

ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తేవడంతో చంద్రబాబు ఫస్ట్


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా ఉంటుంది.


సంపుటి : 03 సంచిక : 298 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 11-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### రైతులకు నష్టం జరగకుండా

# నివారణ చర్యలు చేపట్టాలి

**'నల్లతామర' నిర్మూలనకు తక్షణ చర్యలు: మంత్రి అచ్చెన్న**

మిర్చి పంటలో నల్ల తామర పురుగు నిర్మూలనకు అత్యవసర చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉద్యాన శాఖను ఆదేశించారు.

విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుంచి ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులుతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు



మిర్చి పంటలో నల్ల తామర పురుగు నిర్మూలనకు అత్యవసర చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఉద్యాన శాఖను ఆదేశించారు. విజయవాడ క్యాంప్ ఆఫీస్ నుంచి ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులుతో మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మిగతా 2లో

### భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు పులకించిపోతున్నారు



యునెస్కో వారసత్వ జాబితాలో దీపావళికి చోటు

భారత సంస్కృతికి అపూర్వమైన గుర్తింపు లభిస్తోందన్న కేంద్ర మంత్రి షెకావత్

ఈ జాబితాలో చేరిన 16వ భారతీయ సాంస్కృతిక అంశంగా దీపావళి

భారతీయ సంస్కృతికి, సనాతన ధర్మానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగకు ప్రపంచ స్థాయిలో అరుదైన మిగతా 2లో

### జీఎస్‌డీపీపై టీడీపీ ప్రభుత్వం

# తప్పుడు లెక్కలు చెబుతోంది

**జమలపూర్ణమ్మకు వైఎస్ జగన్ పరామర్శ**

ప్రజలను మోసం చేసేందుకే ఆ లెక్కలు: సీఎంపై జగన్ విమర్శ

కాగ్ నివేదికలోని వాస్తవాలను దాచిపెడుతున్నారని వ్యాఖ్య

రాష్ట్ర ఆదాయం తగ్గి, అప్పులు పెరిగాయన్న జగన్

ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం నగరంలో పర్యటించారు. ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్, వైఎస్సార్‌సీపీ మహిళా నేత తిప్పరమల్లి జమలపూర్ణమ్మ ఇటీవలె అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నారు. మిగతా 2లో

### త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తాం




- త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.
- టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు.
- ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు.

త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, మిగతా 2లో

అదే నా పాలసీ డాక్యుమెంట్.. అదే ప్రజలతో నా ఒప్పందం

ఓయూలోనే తొలి దశ ఉద్యమం పుట్టింది

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 ముగింపులో సీఎం రేవంత్‌రెడ్డి.. విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

బాల్యంలో పేదరికం, అంటరానితనాన్ని చూశా..

ఎడ్యుకేషన్, ఇరిగేషన్, ఇన్‌ఫర్మేషన్ తమ ప్రాధాన్యతలన్న ముఖ్యమంత్రి

సమ్మిట్ ద్వారా తెలంగాణ ఆశయాలకు వేదికను నిర్మించాం: భట్టి

'గ్లోబల్ సినీ హబ్' సాధనకు సహకరిస్తాం: సినీ నటుడు చిరంజీవి

మానవ మేధస్సును యంత్రాలు రిప్లేస్ చేయలేవు: ఆనంద్ మహీంద్రా

తెలంగాణ అన్‌బీటబుల్: ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి

తెలంగాణ గాథ ఆదర్శం కావాలి : బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్

గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చారు.

ఇందులో భాగంగా ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించి ఉత్తర్వులు జారీ చేశారు.

"సర్వం సిద్ధం" పేరుతో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించనున్నారు.

వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను విద్యార్థులు, అధ్యాపకుల సూచనలతో అధికారులు ఇప్పటికే సిద్ధం చేసిన విషయం తెలిసిందే.

మధ్యాహ్నం 1 తర్వాత ఓయూలోని ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు

### అంతర్జాతీయ ప్రమాణాలతో ఓయూని తీర్చి దిద్దాలన్నదే

# నా సంకల్పం

**చదువు లేకపోవడం వెనుకబాటుతనం**

**పేదలకు న్యాయం చేస్తా**

**నాకు విదేశీ భాష రాకపోవచ్చు.. కానీ**

**రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని**

గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చారు. ఇందులో భాగంగా ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించి ఉత్తర్వులు జారీ చేశారు. "సర్వం సిద్ధం" పేరుతో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించనున్నారు. వర్సిటీ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను విద్యార్థులు, అధ్యాపకుల సూచనలతో అధికారులు ఇప్పటికే సిద్ధం చేసిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం 1 తర్వాత ఓయూలోని ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో



### కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ కల సాకారం




- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 11 రోజులు చేసిన నిరాహార దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకారమయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు.
- విజయ్ దీక్షా దివస్ సందర్భంగా మీర్‌పేట్ సర్కిల్ జల్లెలగూడలోని చందచెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.
- ఇక్కడి అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 11 రోజులు చేసిన నిరాహార దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకారమయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. విజయ్ దీక్షా దివస్ సందర్భంగా మీర్‌పేట్ సర్కిల్ జల్లెలగూడలోని చందచెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన మిగతా 2లో

### వాళ్లకే జన్మతః పౌరసత్వం.. ధనిక వలసదారులకు కాదు

ధనిక వలసదారులు లబ్ధి పొందడానికే ఈ విధానం కాదంటూ వ్యాఖ్య

ఈ కేసులో సుప్రీంకోర్టులో ఓడిపోతే అది వినాశకరమని హెచ్చరిక



అమెరికాలో జన్మతః పౌరసత్వం (బర్త్‌రైట్ సిటిజన్‌షిప్) అనేది బానిసల పిల్లల కోసం ఉద్దేశించిందే తప్ప, ఇతర దేశాల నుంచి వచ్చే ధనిక వలసదారులు తమ కుటుంబం మిగతా 2లో

### కాంగోలో బాంబు పేలుడు... 30 మందికి పైగా మృతి

తూర్పు కాంగోలోని సెంజ్ పట్టణం సమీపంలో జరిగిన బాంబు పేలుడులో కనీసం 30 మందికి లోగా మరణించారు.



గోమా: తూర్పు కాంగోలోని సెంజ్ పట్టణం సమీపంలో జరిగిన బాంబు పేలుడులో కనీసం 30 మందికి లోగా మరణించారు. మరో 20 మందికి పైగా గాయపడ్డారు. సైన్యానికి, ప్రభుత్వ అనుకూల సాయుధ ముఠాలకు మధ్య ఘర్షణలో భాగంగా ఈ దుర్ఘటన జరిగింది. మిగతా 2లో

### మరోసారి వార్ కు ఇజ్రాయిల్?

ఇజ్రాయెల్ మరోసారి యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



ఇజ్రాయెల్ మరోసారి యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో

### పేపర్ బ్యాలెట్ పద్ధతిలోనే

# ఎన్నికలు జరగాలి



- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగింది.
- అందరికీ సౌకర్యంగా ఉంటే.. ఎస్ఐఆర్ తో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ను విపక్షాలు వ్యతిరేకిస్తుండడంతో పార్లమెంట్ మిగతా 2లో

శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా కౌన్సిల్ సమావేశంలో మంత్రి లోకేశ్

దేశంలో రాబోయే కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతామని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

అమెరికా పర్యటనలో ఉన్న ఆయన శాన్ ఫ్రాన్సిస్కోలోని సిలికాన్ వ్యాలీలో జరిగిన "బే ఏరియా కౌన్సిల్" సమావేశంలో పాల్గొన్నారు.

భవిష్యత్ లో ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం.

15 శాతం వృద్ధితోనే ఇది సాధ్యమవుతుంది.

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం.

ఇందుకు ఆటోమోటివ్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, సీబీజీ, ఓట్స్, ఆక్వా, ఏఐ వంటి దాదాపు 20 రంగాలను గుర్తించాం.

### ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు..

# ఇదే సీఎం చంద్రబాబు విజన్

**దేశంలోనే యువ రాష్ట్రాలలో ఏపీ ఒకటి.**

**ప్రస్తుతం ఏపీ 180 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కలిగి ఉంది**

**దేశ ఏఐ విప్లవంలో ఏపీని అగ్రగామిగా నిలుపుతాం**

**ఏపీలో సమర్థ నాయకత్వం, వేగవంతమైన అనుమతులు ఉన్నాయి**

**మార్చిలో గూగుల్ డేటా సెంటర్ కు శంకుస్థాపన చేస్తాం**



ఒక్కసారి మాతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మా ప్రాజెక్ట్. ప్రతి ఎంఓయూను ట్రాక్ చేస్తాం. నిశితంగా పర్యవేక్షిస్తాం. ఒక నిర్దిష్ట స్థాయి కంటే ఎక్కువ పెట్టుబడి ఉంటే ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఫాలో అప్ చేస్తాం.

దేశంలో రాబోయే కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతామని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మిగతా 2లో

### గోదావరి డెల్టాకు పూర్వవైభవం... ముంపు నివారణకు

# రూ.13.4 కోట్లతో లైడార్ సర్వే




- గోదావరి డెల్టా ఆధునీకరణకు ప్రభుత్వం చర్యలు
- గత ప్రభుత్వం డెల్టా అభివృద్ధికి అడ్డుపడిందన్న మంత్రి నిమ్మల
- ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల కోసం ఇప్పటికే రూ.150 కోట్ల మంజూరు
- డిసెంబర్ నాటికి డీపీఆర్ సిద్ధం చేయాలన్న మంత్రి మిగతా 2లో

అఖండ భూమి

గురువారం 11- 12 - 2025

# నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి... సిపిఐ







**వెల్దుర్తి డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.... సిపిఐ రైతు సంఘం కార్యదర్శి టి కృష్ణ డిమాండ్ చేశారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పత్తి పంటలను12,000 ప్రభుత్వం కొనుగోలు చేయాలని పాత బస్టాండ్ సర్కిల్ నందు సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోక నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకి అధ్యక్షతన చిన్నమాదులు వహించగా అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వెల్దుర్తి సిపిఐ మండల కార్యదర్శి టీ కృష్ణ. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధిక తుఫానులు రావడం వలన పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నష్టపోయినటువంటి రైతులకు 50 వేల రూపాయలు చెల్లించాలని అదేవిధంగా పత్తి మొక్కజొన్న వరి ఆముదము సజ్జ వేరుశనగ వంటి పంటలను కొనుగోలు ప్రభుత్వము 12 వేల రూపాయలు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటకు మార్కెట్ కి తీసుకు వెళితే మధ్య దళారులే పెత్తనం చెలాయిస్తున్నారని వారు ఆవేదనం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చిన్నమాదులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు చిలిపి కృష్ణ బోయిన పల్లె రాముడు నర్సాపురం ఆంజనేయులు చిన్న వ్యాపారస్తుల సంఘం అనీలు భాష రైతులు సూదేపల్లె రాజు మద్దిలేటి సీమోను తదితరులు పాల్గొన్నారు.

## పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి





**వెల్దుర్తి డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ వల్ల నష్టపోయిన రైతంగాన్ని ఆదుకోవాలి సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చిన్నమాదులు డి రాజు చిన్న వ్యాపారస్తుల సంఘం అనీలు. భాష. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు చిలిపి కృష్ణ రైతులు సీమోను బోయినపల్లి రాముడు మద్దిలేటి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని కల్పించడమే కూటమి ప్రభుత్వా లక్ష్యం

వైపాలెంలో అన్న క్యాంటీన్ ని పరిశీలించిన టిడిపి ఇంచార్జి

అన్న క్యాంటీన్ ను జనవరి 1లోపు పూర్తి చేస్తా..గూడూరి. ఏరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం లో బుధవారం అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన ఎరిక్షన్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్న క్యాంటీన్ ను నియోజకవర్గ కేంద్రంలో త్వరలోనే పూర్తి చేసి జనవరి ఒకటికల్లా పేదలకు అతి తక్కువ ఖర్చుతో భోజన సదుపాయాన్ని అందజేస్తానని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు.ఎరిక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు. పరిధిగతిన క్యాంటీన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణ పనులలో అలసత్వం వద్దని ఆయన హెచ్చరించారు. తప్పనిసరిగా డిసెంబర్ 31 కల్లా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని పేదలకు నాణ్యమైన భోజన సదుపాయాన్ని కల్పించడమే ఈ అన్నా క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో అధికారులు ఎవరైనా సరే అవకతవకలకు పాల్పడవద్దని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పమంటూ ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిట్యాల. వెంగళ్ రెడ్డి, ఎంపీడీవో బి. శ్రీనివాసరావు, సెనగా నారాయణరెడ్డి,టిడిపి నాయకులు తోట మహేష్ నాయుడు,రెంట పల్లి. సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బయ్య, కంచర్ల. సత్యనారాయణ, గుమ్మ యలయ్య, దొంతా. వెంకట్రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ సురక్షితమే సమాజ భవిష్యత్తుం రంపచోడవరం నుంచి మానవ హక్కుల సందేశం







**రంపచోడవరం, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో మానవత్వానికి ప్రతీకగా నిలిచే సేవా కార్యక్రమం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.వి. లక్ష్మి ఆదేశలతో, జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మెహర్ బాబా ఆధ్వర్యంలో గర్భిణీ మహిళల కోసం ప్రత్యేక సహాయ కార్యక్రమం చేపట్టారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొనే ఆరోగ్య, పోషకాహార సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం కోసం గర్భిణీ స్త్రీల సంరక్షణ ఎంతో కీలకమని భావిస్తూ, వారికి అవసరమైన పోషకాహారం, పండ్లు, రొట్టెలు మరియు చలికాలం కోసం రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జి రెడ్డి, మాజీ శాసనసభ్యుడు శీతంశెట్టి వెంకటేశ్వరరావు తమ చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు అవసరమైన సరుకులను అందజేశారు. మానవ హక్కుల దినోత్సవం కేవలం నినాదాలకో, సభలకో పరిమితం కాకుండా, బాధలో ఉన్నవారికి అండగా నిలవడమే అసలు మానవ హక్కుల పరిరక్షణ అని వారు పేర్కొన్నారు. తదుపరి కార్యక్రమంలో దేవీపట్నం రైతు అధికార ప్రతినిధి దాకారుపు సత్యనారాయణ, కొత్తపల్లి అన్నా తదితరులు కూడా పంపిణీలో భాగమయ్యారు. సామాజిక వర్గాలన్నీ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం విశేషం. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది చురుకుగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు సమయానికి వైద్య పరీక్షలు, పోషకాహారం ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరం అని స్థానికులు అభిప్రాయపడ్డారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని సేవాముఖంగా మార్చిన ఈ కార్యక్రమం ప్రజలలో విశేష స్పందనను రేకెత్తించింది.

# డోన్ ఎమ్మెల్యే లక్ష రూపాయలు విరాళం









**డోన్ డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రసాద్ రెడ్డి %-% నూర్%-%ఉల్%-%ఇస్లాం మద్రసా ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొని రూ.1 లక్ష విరాళం ఇచ్చారు. నంద్యాల జిల్లా, డోన్ మండలం %-% ఉడుములపాడు గ్రామ పరిసర ప్రాంతంలో నిర్వహించిన నూర్%-%ఉల్%-%ఇస్లాం మద్రసా ఫౌండేషన్ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయ సూర్య ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మద్రసా విద్యా సదుపాయాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల మరియు విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉపయోగించుకునే విధంగా రూ.1 లక్ష విరాళం ప్రకటించారు. మైనారిటీ విద్యా అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక పెద్దలు, విద్యార్థులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సేవాభావాన్ని అభినందించారు. చివరగా మద్రసా ఇమాం ప్రత్యేక దువా నిర్వహించారు. ప్రాంత ప్రజల అభివృద్ధి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, సమాజంలో శాంతి%-%సౌహార్ద్రాలు నెలకొనాలని ప్రార్థించారు. అలాగే విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రసాద్ రెడ్డికి అల్లాహ్ మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు, మరింత సేవ చేసే శక్తి ప్రసాదించాలని దువా చేశారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యంగులు








**కోడుమూరు డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కోడుమూరు పట్టణంలో విభిన్నప్రతిభవంతుల 66వ అంతర్జాతీయ వార్షికోత్సవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.దివ్యంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప హాజరయ్యారు.ముందుగా కోట్ల కూడాలిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి దివ్యంగులు పాలాభిషేకం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విభిన్నప్రతిభవంతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. గత ప్రభుత్వం దివ్యంగులకు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దివ్యంగులకు బస్సులో ఉచిత ప్రయాణం,రాజధాని అమరావతి లో దివ్యంగుల భవనం,దివ్యంగుల కు వ్యాపారం చేసుకోవడానికి బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం,దివ్యంగుల ఫించన్ ఆరు వేలు ఇలా అన్ని రకాలుగా కూటమి ప్రభుత్వం దివ్యంగులకు అండగా ఉంటుందని దింతో కూటమి ప్రభుత్వానికి దివ్యంగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో విభిన్నప్రతిభవంతుల కు కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యంగులకు బ్యాటరీ వాహనాలు ఇచ్చిందని దివ్యంగులకు ఉద్యోగాలలో కోట ఏర్పాటు చేసిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని రకాలుగా దివ్యంగుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని ఆయనకు దివ్యంగులు ఋణపడి దివ్యాంగుల పాలిట కనిపియ్యని దేవుడు ఎక్కడున్నాడో కానీ ప్రత్యేకంగా కనిపించే దేవుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు .గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దివ్యంగుల గోరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి దివ్యంగులు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్. రామకృష్ణ రెడ్డి,టౌన్ అధ్యక్షుడు, గంగాధర్ నాయుడు,టీడీపీ నాయకులు బ్రిటీషు రాముడు,ఎల్లప్ప నాయుడు, బడేసా గౌడ్, రవి గౌడ్,శీలం కృష్ణ, జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం కోలుమూరు మండల కమిటీ మండల అధ్యక్షుడు ఎం రాజశేఖర్ సోమేశ్వరి రుబీనా తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు మద్దిలేటి చనుగొండ్ల పద్మావతి పుల్లన్నరంగయ్య,డీలర్ కృష్ణ,రవి,బలరాం, మునిస్వామి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు గ్రామాల యువతకు ఉపాధి కల్పనపై ఎస్టీ కమిషన్ స్పందన ఫ్యాక్టరీల స్థాపనకు ప్రతినిధుల విజ్ఞప్తి

**రంపచోడవరం నియోజకవర్గం, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం పరిధిలో గల పీఎంఆర్సీ భవన్‌లో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డిని దేవీపట్నం మండలం బీజేపీ నాయకులు, పోలవరం నిర్వాసిత ప్రతినిధులు కలిసి పలు అభ్యర్థనలు సమర్పించారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపుకు గురైన దేవీపట్నం మండలం పరిధిలోని 44 గ్రామాల ప్రజలకు శాశ్వత జీవనోపాధి కోసం పరిశ్రమల స్థాపన అత్యవసరమని వారు వివరించారు. ప్రత్యేకంగా, కేంద్ర ప్రభుత్వ సహకారంతో జీడిపప్పు (కాజూ) ప్రాసెసింగ్ యూనిట్ గాని, లేక ఇతర ఉపాధి కల్పన పరిశ్రమలు గాని నిర్మిస్తే, ముంపు ప్రాంతాల ప్రజలకు జీవనాదారంగా నిలుస్తాయని ప్రతినిధులు పేర్కొన్నారు. ముంపు గ్రామాలలో పెద్ద సంఖ్యలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నప్పటికీ, స్థానికంగా ఉపాధి



అవకాశాలు లేక రోజూ తెల్లవారుజామున 40%-%50 కిలోమీటర్లు ప్రయాణించి పనులకు వెళ్లాల్సి వస్తోందని సమావేశంలో వివరించారు. స్థానికంగానే ఫ్యాక్టరీలు ఏర్పాటు అయితే టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన యువతకు సెక్యూరిటీ, సూపర్‌వైజర్ వంటి ఉద్యోగాలు లభించి వారి కుటుంబాలు స్థిరపడేందుకు మక్కువైన ఆర్థిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న 4000 రూపాయల వృద్ధాప్య పించను జీవనావసరాలకు సరిపోతున్నా, అనారోగ్య సమయంలో అది పూర్తిగా ఆపన్నహస్తం కాదు. కానీ పరిశ్రమలు ఏర్పడితే యువతకు 18,000 నుండి 20,000 రూపాయల వరకు నెలవారీ ఆదాయం వచ్చి కుటుంబ పోషణకు మద్దతు అందుతుందని నిర్వాసితులు చైర్మన్‌కు వివరించారు. ప్రతినిధుల విన్నపాలకు స్పందించిన ఎస్టీ కమిషన్ చైర్మన్, ఈ విషయాన్ని కేంద్ర మంత్రులు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, ముంపు ప్రాంతాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోవిందారావు, సాయిరాం రెడ్డి, రామిరెడ్డి, రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాను శంకర్ రెడ్డి మరియు అనేక నిర్వాసితులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల ఉద్యమంలో 60 వేలపై సంతకాల ఫార్మ్స్ "ను ఒంగోలు కేంద్రంకి తరలింపు

వైసిపి కార్యాలయం నుండి జెండా ఊపి వాహనాన్ని తరలించిన తాటిపర్తి. చంద్రశేఖర్

**యర్రగొండపాలెం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం అమలు చేసిన 17 మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అ ప్రజాస్వామ్యమని అందుకే రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు వలె తమ మద్దతును తెలియజేశారని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పేదలకు విద్య వైద్యం అందించాలని సదుద్దేశంతో జగనన్న 17 మెడికల్ కళాశాలలోని ఏర్పాటు చేసి ఏడు మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో పూర్తి చేసి ఉన్నారని కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడానికి సంసిద్ధమైన అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు చేపట్టిన అనాలోచిత చర్యలను ఎండగడుతూ తమ మద్దతును సంతకాల రూపేనా తెలియజేశారన్నారు. కేవలం నియోజకవర్గానికి 60 వేల సంతకాలు అని జగనన్న ఆదేశిస్తే లక్షలాదిమంది చంద్రబాబు చేపట్టిన చర్య ని ఎండగడుతూ అధికార ప్రభుత్వ పనితీరును అసహ్యించుకుంటున్నారన్నారు. ఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను తూచా తప్పకుండా ప్రజలకు వినియోగపడే రీతిలో న్యాయం చేయాలని కానీ అలా కాక రాష్ట్ర ప్రభుత్వమే ప్రజలకు అన్యాయం చేకూర్చే రీతిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. కేవలం స్వలాభం కోసం ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతూ ప్రైవేటీకరణ నెపంతో వాటిపై కోట్లాది రూపాయలను గడిస్తూ కూటమి ప్రభుత్వం గడుపుకుంటుందని కానీ ఏ ఒక్క రూపాయి కూడా ప్రజలకు అందజేయడం లేదంటూ ఆయన ఆరోపించారు. అందుకే గవర్నర్కు ఈ ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత చర్యలను ఎండగడుతూ రాష్ట్ర ప్రజలే ప్రభుత్వానికి సిగ్గు తెచ్చేలా సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. అనంతరం నియోజకవర్గంలో సుమారు 67 వేల సంతకాల తో కూడిన పత్రాలను జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జండా ఊపి వాహనాన్ని పంపారు. కార్యక్రమంలో




ఆయనతోపాటు మండల కన్వీనర్లు ముసలారెడ్డి దోమకాల వెంకటేశ్వర్లు రమణారెడ్డి పోలిరెడ్డి లతో పాటు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ సర్పంచ్ రామావత్ అరుణబాయి నాయకులు కొప్పర్తి చిన్న ఓ బుల రెడ్డి ఉడుముల శ్రీనివాసరెడ్డి ఉడుముల అరుణ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పార్లమెంట్ పరిధిలోని పెండింగ్ రైల్వే ప్రతిపాదనల ఆమోదం కోసం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి

**నందికొట్కూరు డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పెండింగ్ రైల్వే ప్రతిపాదనల ఆమోదం కోసం అత్యవసరమని బుధవారం సాయంత్రం న్యూ ఢిల్లీ లోని రైల్వే మంత్రి కార్యాలయంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమస్య వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రైల్వే బోర్డులో ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అనేక ముఖ్యమైన రైల్వే ప్రతిపాదనలపై మీ జోక్యం కోరుతున్నామని, . ఈ ప్రతిపాదనలు నంద్యాల, కర్నూలు, కడప, విశాలమైన రాయలసీమ ప్రాంత ప్రజలకు చాలా ముఖ్యమైనవనీ, వీటిని సకాలంలో అమలు చేయడం వల్ల ప్రాంతీయ కనెక్టివిటీ, అభివృద్ధి బాగా పెరుగుతుందన్నారు. పురోగతి కోసం ఎదురుచూస్తున్న అతి ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటి దూపాడు-బేతంచెర్ల కొత్త రైల్వే లైన్, దీని పొడవు 47.61 కి.మీ.. 09.06.2023న మంజూరు చేయబడిన తుది స్థాన సర్వే ఇప్పటికే పూర్తయిందనీ, వివరణాత్మక అంచనా, %ఇూ=% ప్రస్తుతం ప్రక్రియలో ఉన్నాయని, ఈ మార్గం కర్నూలు, నంద్యాల జిల్లాల మధ్య కీలకమైన లింక్‌గా పనిచేస్తుందన్నారు. ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్‌ను బలోపేతం చేస్తుంద, రాయలసీమ ప్రాంతంలో సరుకు రవాణాను పెంచుతుందని, డోన్ వద్ద లోకో రివర్సల్‌ను తొలగిస్తుందని, నంద్యాల, కర్నూలు మధ్య ప్రయాణ దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, నిధుల ముందస్తు కేటాయింపు, పరిపాలనా అనుమతి ఈ ప్రాంతం యొక్క ఆర్థిక, చలనశీలత అవసరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే మంత్రి కి వివరించారు. సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్, రైల్వే బోర్డు ఆమోదం కోసం సౌత్ వెస్ట్రన్ రైల్వే, సదరన్ రైల్వేతో పరస్పరం అంగీకరించిన అనేక ప్రతిపాదనలను సమర్పించిందని. వీటిలో నర్సాపూర్-గుంటూరు డైలీ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు-ధోన్ ఎక్స్‌ప్రెస్‌తో ధర్మవరం వరకు విలీనం చేయడం, పొడిగించడం ఉన్నాయని, ఇది చివరకు రాయలసీమ, విజయవాడ మధ్య రెండు దిశలలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న పగటిపూట కనెక్టివిటీని అందిస్తుందన్నారు. హిందూపూర్ వరకు, ఇది తూర్పు-పశ్చిమ ప్రయాణ కారిడార్లను మరింత బలోపేతం చేస్తుందని, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాల ప్రయాణికులకు ప్రయోజనం చేకూరుస్తుందని, అదనంగా, గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ టెర్మినల్‌ను మచిలీపట్నం-తిరుచిరాపల్లి-మచిలీపట్నం వరకు విస్తరించడం, మార్చడం అనే ప్రతిపాదన, మచిలీపట్నం-విశాఖపట్నం సర్వీస్‌తో అనుసంధానించబడి, అరుణాచలం, కాణిపాకానికి ప్రయాణించే యాత్రికులకు కనెక్టివిటీని బాగా మెరుగుపరుస్తుందని, అదే సమయంలో పర్యాటకం, ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందన్నారు. చామరాజనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలనే మరో అభ్యర్థన ఉందని, ఎందుకంటే ప్రస్తుతం నంద్యాల, కడప జిల్లాల నుండి మైసూరు వైపు ప్రత్యక్ష కనెక్టివిటీ లేదుని, ఈ పొడిగింపు కర్ణాటకకు క్రమం తప్పకుండా ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార ప్రయాణికులు, యాత్రికులకు గణనీయమైన అంతరాన్ని పరిష్కరిస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మా అన్ని ప్రతిపాదనలకు రైల్వే బోర్డు ఆమోదాలను వేగవంతం చేయడానికి, దూపాడు-బేతంచెర్ల కొత్త రైల్వే లైన్‌కు అవసరమైన నిధులను త్వరగా



మంజూరు చేయడానికి మీ జోక్యం చేసుకోవాలని కోరుతున్నానని, పరిణామాలు ప్రాంతీయ కనెక్టివిటీని బాగా మారుస్తాయని, నంద్యాల చుట్టుపక్కల జిల్లాల ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలను నెరవేరుస్తాయని, రాయలసీమ అభివృద్ధికి మీరు అందిస్తున్న మద్దతు, నిబద్ధతకు నా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎంతో కృతజ్ఞులై ఉంటారని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# కేరళలో ఉన్నట్టుగా దర్శనమిస్తున్న ఆంధ్ర శబరిమలై అయ్యప్ప

### పీఠాధిపతి ప్రజ్ఞానంద బాల సరస్వతి స్వామీజీ

**శంఖవరం. డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కేరళలో ఉన్నట్టుగా భక్తులకు దర్శనమిస్తున్న ఆంధ్ర శబరిమలై అయ్యప్పస్వామి అని పీఠాధిపతి పెదనానంద బాల సరస్వతి స్వామీజీ అన్నారు, పద్దెనిమిది కొండల మధ్య, ఆహ్లాదకరమైన వాతావరణంలో, దట్టమైన పచ్చని చెట్ల నడుమ అయ్యప్ప స్వామి వారి దివ్య క్షేత్రం ఆంధ్ర శబరిమలై రూపుదిద్దుకోవడం కేవలం మానవ సంకల్పం కాదని, అది దైవ సంకల్పమేనని పీఠాధిపతి ప్రజ్ఞానంద బాల సరస్వతి స్వామీజీ ఉద్ఘాటించారు. మండలంలోని సిద్ధివారిపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఆంధ్ర శబరిమలై అయ్యప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు



బుధవారం పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి దేవీ పుణ్యక్షేత్రం నుండి పీఠాధిపతి ప్రజ్ఞానంద బాల సరస్వతి స్వామీజీవిచ్చేశారు. ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి ఆలయ మర్యాదలతో స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం దుస్సాలువాతో సత్కరించి, స్వామీజీ చేతుల మీదుగా అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞానంద బాల సరస్వతి స్వామీజీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ, ఆంధ్ర శబరిమలై రాబోయే రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందుతుందని జోస్యం చెప్పారు. ఇంతటి చక్కటి వాతావరణంలో అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించడంలో చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి సంకల్పంతో పాటు, దైవ సంకల్పం కూడా ఉందని తెలిపారు. కేరళ శబరిమలై యాత్రకు వెళ్లలేని భక్తులకు ఆంధ్ర శబరిమలై చక్కటి వరం వంటిదని స్వామీజీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కేరళ కన్నా ఎక్కువగా ఆంధ్ర శబరిమలై ప్రసిద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సేవకులురాంబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

# సేవా కార్యక్రమాలతో ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు









**నర్సీపట్నం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీడీపీ నేత డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ప్రాంత అభివృద్ధి, పేదల సంక్షేమం, ఉపాధి సృష్టి వంటి విభాగాల్లో చేస్తున్న సేవలకు ప్రజల మన్ననలు అందుతున్నారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అడుగుజాడల్లో నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు, ఆదర్శవంతమైన పనులతో ఆయన నాతవరం మండలం ప్రజలకు సపరిచితుడిగా నిలిచారు. నాతవరం మండలంలోని శృంగవరం, ఎస్బి.పట్నం, మర్రిపాలెం గ్రామాల్లో జీడిపిక్కల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి సుమారు 600 కుటుంబాలకు ఉపాధి కల్పించడం ఆయన సేవలో అత్యంత ప్రధాన ఘట్టంగా నిలిచింది. ఉపాధితో పాటు ప్రతి సంక్రాంతి సందర్భంగా ఈ ఫ్యాక్టరీలలో పనిచేసే కుటుంబాలకు గృహోపకరణాలు అందజేసి వారి మనసు గెలుచుకున్నారు. గ్రామాల్లోని మత, విద్యా రంగాలు అభివృద్ధి చెందేందుకు కూడా ఆయన విస్తృతంగా సహాయం చేస్తున్నారు. నాతవరం మండలంలోని అన్ని రామాలయాల అభివృద్ధికి చేయూత అందించడమే కాకుండా, కస్తూర్బా బాలికల పాఠశాలకు 70 టేబుల్స్ అందజేసి విద్యార్థినులకు అవసరమైన వసతులను కల్పించారు. అంతేకాకుండా నాతవరం మండలంలోని ఒక ఎన్జీఓను దత్తత తీసుకొని, సుమారు 20 మంది చిన్నారుల సంరక్షణ, విద్య, ఆహార బాధ్యతలను స్వయంగా చేపడుతున్నారు. పేదల ఇంట్లో ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారు. ఇటీవల నర్సీపట్నం మార్కెట్ యార్డులో పాడై మూలకు చేరిన ఆర్వో ప్లాంట్‌ను రూ.30 వేల స్వంత నిధులతో మరమ్మతు చేయించి, తిరిగి ప్రజల ఉపయోగానికి తీసుకురావడం ఆయన సేవాతత్వానికి ఉదాహరణగా నిలిచింది. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి స్వయంగా వైద్యఖర్చులు భరించడం, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన సహాయం అందించడం వంటి కార్యక్రమాలతో ప్రజల్లో ఆయనపై విశ్వాసం మరింత పెరిగింది. పేదల పక్షాన నిలిచి, గ్రామాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తూ, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ప్రాంత ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారు.

# నేడు హిందూ ధర్మ మహా సమ్మేళనం

### నాతవరం సింగంపల్లి కళ్యాణ మండపంలో

**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గురువారం సింగంపల్లి కళ్యాణ మండపంలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ మహాసమ్మేళనం జరుపుటకు నిర్ణయించినందున ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకు నాతవరం



గ్రామ రామాలయం వద్ద నుండి ర్యాలీగా శోభాయాత్ర బయలుదేరి సమావేశం దగ్గరకు చేరుకుంటారు దీనికి ముఖ్య అతిథులుగా హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అధ్యక్షులు వెలగపూడి ప్రకాష్ రావు హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి తూనుగుంట్ల రాజేష్ విచ్చేయుచున్నారు కావున హిందూ బంధువులు అందరూ విచ్చేసి శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేస్తారని ఎర్ర మున్ని శెట్టి నానాజీ రాజు సింగంపల్లి అప్పలనాయుడు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు

# సెమీ క్రిస్మస్ వేడుకలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం లోని వినుకొండ రోడ్డు నందు గల శాంతినగర్ లో బేతేలు విశ్వాస ప్రార్థన మందిరం వారు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకలు స్థానిక సంఘ కాపరిగారైనటువంటి చాట్ల ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో హైదరాబాదు నుండివచ్చిన ముఖ్య ప్రసంగీకులు.%ణతీ%. నేతల ధనుంజయ , ఆర్ఇవి . సురేష్ క్రిస్మస్ సందేశమును అందించారు.. మరియు సీయోను ఫెలోషిప్ హైదరాబాదు వారిచే . ధనుంజయ ఆధ్వర్యంలో 50 మంది సేవకులకు నూతన వస్త్రములను బహూకరించడం జరిగింది.. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య సందేశముగా లోక రక్షకుడైన యేసుక్రీస్తు లోకమును ఎంతో ప్రేమించి శరీరధారిగా దిగివచ్చి మానవాళి యొక్క పాప పరిహారార్థ నిమిత్తము మానవునిగా జన్మించాడు.. అని ప్రత్యేకమైనటువంటి సందేశాన్ని అందించారు మరియు యొక్క ఎస్ సెమీ క్రిస్మస్ వేడుకలలో కేక్ కటింగు, మరియు క్యారల్స్ నిర్వహించి అనేకమంది దైవజనులు అందరు కలిసి ప్రభువైన యేసుక్రీస్తు నామమును ఘనముగా మహిమ పరిచి ఉన్నారు.. ఈ వేడుకలకు సభ అధ్యక్షులుగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఆర్ ఈ వి. %ూ%. సుందర్ రాజు నిర్వహించడం జరిగింది.. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో స్థానిక సంఘ కాపరి . చాట్ల ప్రేమ్ సాగర్ , చాట్ల దీవెనమ్మ దైవజనులు పాల్గొని ఈ వేడుకలను ఘనముగా నిర్వహించడం జరిగింది.

# జాతీయ రహదారిలో డివైయిండర్ ను ఢీ కొట్టి బైక్ బోల్తా ముగ్గురుకి తీవ్ర గాయాలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనం పై వెళుతూ ప్రమాదవశాత్తూ రోడ్డు డివైయిండర్ ను ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా



వారిలో ఒకరి పరిస్థితిలో విషమంగా ఉండటంతో ఆ వ్యక్తినీ మెరుగైన వైద్యం కొరకు హాస్పటల్ కు తరలించినట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం పెదమాకవరం సమీపంలో జాతీయ రహదారి రోడ్డు మలుపులో కంప రేగుల నుంచి రామరాజుపాలెం వస్తుండగా వీరు బైక్ పై వస్తు రోడ్డు డివైయిండర్ ను బలంగా బైక్ తో ఢీ కొట్టినట్టు ఎస్ ఐ తెలిపారు. వీరిలో పనసల సత్తిబాబు,(36) (కంపరేగుల) లోతా రాజబాబు(35) (రామరాజుపాలెం) అనే యువకులకు స్వల్ప గాయాలు కాగా, పనసల రాజు(32) (కంపరేగుల) అనే యువకుని పరిస్థితి విషమం గా ఉంటడంతో ముగ్గురిని కొయ్యూరు ఎస్ ఐ దగ్గరుండి కృష్ణ దేవి పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పటల్ కి వైద్య నిమిత్తం తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పోలుపర్తి గోవింద్ (మాస్టర్)

**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ఇప్పటి నుంచే కష్టించి పనిచేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పోలుపర్తి గోవిందు (మాస్టర్) కార్యకర్తలకు



దిశా నిర్దేశం చేశారు. బుధవారం మండల కేంద్రమైన కొయ్యూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలుపర్తి గోవింద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ సాధించిందని వీటినే ప్రజలందరికీ వివరించాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో పంచాయతీలు మండలాలు అన్నింటిని కైవసం చేసుకునేందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కూటమిలో భాగస్వామ్య పార్టీలైన బిజెపి జనసేన పార్టీలకు కేటాయించిన పంచాయతీలు, ఎంపీటీసీ సెగ్మెంట్ లోను టిడిపి పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి వాటిని గెలిపించే బాధ్యత కూడా ముఖ్య కార్యకర్తలు తీసుకోవాలని తెలియజేశారు.

# చేతికి ఎముక లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నారు...

### చెక్కుల పంపిణీలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్...

### 27 మందికి రూ.17.78 లక్షల చెక్కుల పంపిణీ...

### కూటమి అధికారంలోకి వచ్చాక అనేక దఫాలుగా కోట్లాది రూపాయల చెక్కుల పంపిణీ....





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కూటమి అధికారంలోకి వచ్చాక సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతికి ఎముక లేనట్లుగా దరఖాస్తు చేసుకున్నవారందరికీ అందిస్తున్నారని, ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లుకాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్, అప్పలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా మారిందని వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వంలో ఇప్పటికే అనేక దఫాలుగా కోట్లాది రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదలందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. మరికొన్ని చెక్కులు మంజూరు అయినట్లు సీఎం కార్యాలయం నుంచి సందేశం వచ్చిందని త్వరలోనే వాటిని సైతం పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పైన మన నియోజకవర్గంపైన అభిమానంతో పంపిన దరఖాస్తులన్నీ ఆమోదిస్తున్నారని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిలీఫ్ ఫండ్ అందుతుందని వ్యాఖ్యానించారు. బుధవారం నియోజవర్గంలోని 27 మందికి 17 లక్షల 78 వేల రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, తోట గాంధీ, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పాఠంశెట్టి రవి, కుంచే తాతాజీ, జ్యోతుల రాంబాబు, ఎస్ బాబు, రాయి సాయి, నలమహారాజు, బు సాల విష్ణు, బాలనాగు, కురుకూరి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు 'నో' నందికొట్కూరు నుంచి కోటి సంతకాలతో గళమెత్తిన ప్రజలు..



**నందికొట్కూరు, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా నందికొట్కూరు పట్టణంలోని పటేల్ సెంటర్ వద్ద నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం భారీగా జరిగింది. సేకరించిన సంతకాలన్నిటిని ప్రత్యేక బొలెరో వాహనంలో నంద్యాల పార్టీ కార్యాలయానికి పంపించారు.వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త దారా సుదీర్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ బిల్లుకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. వైయస్ జగన్ ప్రభుత్వం పేదల విద్య%-%వైద్యానికి అండగా నిలుస్తూ అనేక మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందని, వాటిలో చాలా వరకు క్లాసులు ప్రారంభమైనట్లు, కొన్ని 70% పనులు పూర్తయ్యాయని ఆయన గుర్తుచేశారు.అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం పేద, బడుగు, బలహీన వర్గాలపై తీవ్ర అన్యాయమని సుదీర్ మండిపడ్డారు. 2029 ఎన్నికల్లో ప్రజలు దీనికి తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ జడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏలేశ్వరం నగర పంచాయతీలో మెప్మా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం.పాల్గొన్న టీడీపీ నేత బొదిరెడ్డి గోపి





**ఏలేశ్వరం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి హాజరయ్యారు. నగర పంచాయతీ పరిధిలో మూడు నాలుగొవ వార్డులలో సుమారు 90 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. మహిళలు డ్వాక్రా సంఘాలను సక్రమంగా నిర్వహిస్తూ ఆర్థిక పురోగాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. పలువురు మహిళలు స్థానిక సమస్యలు కోతుల బెడద వివరించగా గోపి సానుకూలంగా స్పందించారు. నగరం లో కోతులు బెడద ఎక్కువగా ఉండేదని ఇప్పటికే దాని నివారణ చర్యలు చేపట్టామని. త్వరలోనే పూర్తిస్థాయిలో అరికట్టే దిశగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రసాద్, రుచి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయికి ముగ్గురు నందికొట్కూరు డిగ్రీ కాలేజీలో బాక్సింగ్ సెలక్షన్లు ప్రభంజనం



**నందికొట్కూరు, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ లెవెల్ బాక్సింగ్ సెలక్షన్లు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 09న జరిగిన ఈ పోటీలను జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి జె. ఫయాజ్, స్థానిక బాక్సింగ్ అసోసియేషన్ ఇన్‌చార్జ్ ఫిజికల్ డైరెక్టర్ ఆసిఫ్ భాషా సమన్వయంతో నిర్వహించారు. క్రీడాకారులను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి. రవికి పరిచయం చేసిన అనంతరం ఆయన పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఆత్మకూరు, నంద్యాల, కర్నూలు మరియు నందికొట్కూరు ప్రాంతాల నుంచి వచ్చిన బాక్సర్‌లు తమ ప్రతిభను చాటుకున్నారు. తీవ్ర పోటీలో నిలిచిన ముగ్గురు క్రీడాకారులను రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కూడా చైర్మన్ కలిసిన ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్. గంజాయి నాగముని...

**నందికొట్కూరు డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** బుధవారం ఉమ్మడి కర్నూలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూడా చైర్మన్ శ్రీ సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ రాష్ట్రడైరెక్టర్ గంజాయి. నాగమని కలవడం జరిగింది.



# రహదారులతోనే అభివృద్ధి



**జి.మాడుగుల, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గ్రామాలు రహదారులతోనే అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎంపీపీ వెంకట గంగ రాజు అన్నారు.బుధవారం సొలభం పంచాయతీ వంజంగి పాడు గ్రామం లో ఉపాధి హామీ స్కీమ్ ద్వారా 20 లక్షలు సి సి రోడ్డు స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి పంచాయతీ రాజ్ శాఖ జే .ఈ.మాణిక్యం, మాజీ ఎంపీపీ ఎం వెంకట గంగరాజు టీడీపీ సీనియర్ నాయకులు రామరాజు , మాజీ ఎంపీటీసీ సభ్యులకు ఎల్ బాలయ్యదొర, పిసా కమిటీ ఉప అధ్యక్షులు ఎల్4. రామకృష్ణ, ఎల్. అబ్బాయిదొర, బి. మత్యకొండబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 11- 12 - 2025

# ప్రభుత్వ ఆసుపత్రిలో దురదృష్టకర సంఘటన

- ఈ సంఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఒపి, గైనిక్ వార్డు కేసులు గణనీయంగా పెరిగాయి
- ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం పెంచగలిగాం
- మోరంపూడి పూడి ఫ్లైఓవర్, రోడ్ల సమస్యల పరిష్కరిస్తాం
- భరత్ విమర్శలు అర్థంలేనివి .. అందుకే విమర్శలు పట్టించుకోను
- అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం తప్ప వేరే ధ్యాస లేదు
- రాజమండ్రిని ఆంధ్రప్రదేశ్ లో ఒక ఆదర్శ నగరంగా మార్చాలన్నదే నా ధ్యేయం
- ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన అనంతరం మీడియాతో ఎమ్మెల్యే వాసు





**రాజమహేంద్రవరం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** కొన్ని రోజులక్రితం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక గర్భిణీ ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం కారణంగా బీమరణించడం దురదృష్టకర సంఘటన అని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు ఈ విషయం నన్ను ఎంతగానో కలచివే సిందని, తీవ్ర మనస్తాపానికి గురిచేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వా సుపత్రి గైనిక్ వార్డ్ ను ఎమ్మెల్యే వాసు బుధవారం ఉదయం సందర్శించి, రోగుల ఆరోగ్య పరిస్థితులపై విచారణ చేసారు. వైద్య సేవలు, సదుపాయా లపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ, గర్భిణీ మరణించిన సంఘటన గురించి తెలియగానే, తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆ ప్రసూతి వార్డు పరిస్థితి, ఇలాంటివి ఎన్ని జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయి అనే వివరాలు తెలుసుకున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం గెలిచినప్పటి నుండి ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, 'ఆరోగ్య రాజమండ్రి' నినాదంతో ముందుకు వెళ్తున్నామని ఇందులో భాగంగా, ఆసుపత్రి అభివృద్ధి కోసం చేస్తున్న పనుల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాలని మీడియా ద్వారా చెబుతున్నానని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. ఇప్పుడు ఆసుపత్రిని సందర్శించి, డాక్టర్లు ఇచ్చిన నివేదికలను పరిశీలించాక, ఆ అధిక రక్తస్రావంతో మరణించడం వంటి కేసులు చాలా అరుదుగా జరుగుతాయని వారు చెప్పారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న ఔట్–పేషెంట్ (ఒపి) సంఖ్యతో పోలిస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో ఎంతో వ్యత్యాసం ఉందని, సంఖ్య గణనీయంగా పెరిగిందని ఈ విషయాలను 2023, 2024, 2025 సంవత్సరాలలో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా గైనకాలజీ వార్డులో వచ్చి చూయించుకుంటున్న గర్భిణీల సంఖ్య కూడా విపరీతంగా పెరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న చికిత్స, అందిస్తున్న సేవల కారణంగా రాజమండ్రి ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం పెంచగలిగామన్నారు . ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ట్రీట్ చేసే విధానాన్ని బట్టే సగం జబ్బు నయమవుతుంది. చికిత్స విషయంలో ఎలాంటి తేడాలు చేసినా, ఏ చిన్న అవకతవకలు జరిగినా, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయడంతో వారు కూడా అర్థం చేసుకున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. కేవలం ఈ సమస్యలపై విచారణతోనే ఆగిపోవడం లేదని, ఆసుపత్రిలో సదుపాయాలు పెంచడానికి, మంచి వైద్య పరికరాలు తీసుకురావడానికి కష్టపడుతున్నామని, పేదవాడికి కూడా ప్రైవేట్ ఆసుపత్రిలో లాంటి వైద్యం ఉచితంగా అందాలనేది కూటమి ప్రభుత్వ సంకల్పం అని ఆయన స్పష్టంచేసారు. మాజీ ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యల గురించి ఎమ్మెల్యే వాసు ప్రస్తావించారు. రాజకీయాల్లో గెలవడం, ఓడడం అనేది సర్వసాధారణ మని, దాని గురించి అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అయితే మొన్నటి వరకు ఈవీఎంలు అన్నాడు. ఈవీఎంల గురించి 'మీకేమైనా అనుమానాలు ఉంటే మోదీ గారిని అడగండి' అని మేము చెప్పగానే, ఈవీఎంలు అనడం మానేశాడని గుర్తుచేశారు. ఇప్పుడేమో 'డబ్బులు పంచి నెగ్గాం' అని అంటున్నాడు. నేను డబ్బులు పంచి నెగ్గితే, మరి గతంలో జగన్ ఎలా నెగ్గారని ఆయన ప్రశ్నించారు. భరత్ ఏదేదో మాట్లాడుతున్నారని, ఆయనే కాదు, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, నేను పట్టించుకోనని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న కూటమి ప్రభుత్వానికి, నాకు ప్రజా సేవ తప్ప వేరే ధ్యాస లేదు. నా పూర్తి దృష్టి రాజమండ్రి అభివృద్ధిపై, ప్రజల సమస్యల పరిష్కారంపైనే ఉంటుందని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. మా వాడు శారీరకంగానే కాదు, మానసికంగా కూడా కొంచెం పాడైపోయినట్టు ఉన్నాడు. మీరు కూడా చెప్పండి, ఇలాంటి రాజకీయాల్లో ఇవన్నీ కామనే' అని ఆయన వ్యాఖ్యానించారు. ఎవరెన్ని అనుకున్నా, రాజమండ్రిని ఆంధ్రప్రదేశ్ లో ఒక ఆదర్శ నగరంగా మార్చాలన్నదే నా ధ్యేయమని, అందుకోసమే పనిచేస్తానని అన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో ఆదిరెడ్డి అప్పారావు కృషి కూడా ఉంది

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో ఎంతో మంది కృషి ఉందని ఎమ్మెల్యే వాసు అన్నారు. అందులో ముఖ్యంగా మాజీ శాసన మండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు కృషి కూడా ఉందన్నారు. అప్పట్లో వైద్య ఆరోగ్య మంత్రిగా ఉన్న కామినేని శ్రీనివాస్ కృషి ఉందని ఆయన అన్నారు. అప్పట్లో ఇది నేను ప్రత్యక్షంగా చూశానని ఆయన గుర్తుచేసారు. ఇక్కడ గైనక్ హెడ్ ఆవిడ వలన ఇక్కడ అనేక ఇబ్బందులు వస్తుంటే, మంత్రి కామినేనితో అప్పారావు మాట్లాడినవన్నీ కూడా నేను ఇంకా మర్చిపోలే దన్నారు. అలా కష్టపడి తెచ్చుకున్న వాటికి ఇప్పుడు ఏదైనా ఇబ్బంది వస్తుంటే, ఎలా ఊరుకుంటాం? అని ఆయన ప్రశ్నించారు. ఆసుపత్రికి ఇంకా చేయవలసింది చాలా ఉందని, నియమకాలు చేసుకోవలసిన అవసరం ఉందని, కాలేజీ అనుసంధానం అవ్వడం వల్ల కొన్ని ఇబ్బందులు తగ్గుతున్నాయని ఆయన అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చాలా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు.

### మోరంపూడి ఫ్లైఓవర్ వద్ద గుంతలకు శాశ్వత పరిష్కారం

మోరంపూడి ఫ్లైఓవర్ సిటీ నియోజకవర్గంతో పాటు రూరల్ నియోజకవర్గానికి కూడా వెళ్తుందని, అంతకంటే ముఖ్యంగా ఇది ఎంపీ పరిధిలో ఉంటుందని ఎమ్మెల్యే వాసు అన్నారు. అయినా సరే, అందరూ ఇది సిటీలోకి వస్తుందనే ఉద్దేశ్యంతో నన్నే లక్ష్యంగా చేసుకుని ప్రశ్నిస్తుంటే, నేను కూడా చేయాల్సింది చేయాలనే ఉద్దేశంతో, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి, దీన్ని పరిష్కరించడానికి ముందుకు వచ్చానని ఆయన తెలిపారు. వర్షాల వల్ల రోడ్ల పనులు ఆలస్యం అయిన మాట వాస్తవమేనని, అందుకే మొదట, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని పూర్తి చేశామని ఆయన తెలిపారు. ప్రజలు ఇకపై ఇబ్బంది పడకుండా ఉండేందుకు, ఆ సైడ్ రోడ్ల పూర్తి పనులు, లైటింగ్తో సహా అన్నీ పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. జనవరి 15 నాటికి ఈ పనులన్నీ పూర్తి చేసి, రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన ప్రకటించారు. ఇది నా హామీ. ఈ విషయం గురించి ఎంపీ పురందేశ్వరి కూడా వచ్చిన తర్వాత తెలియజేస్తారని ఆయన అన్నారు. వానాకాలం అయిపోయినందున మునిసిపల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చి నగరంలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించే కార్యక్రమం చాలా వేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్న



సర్పంచ్ మరియు వార్డు సభ్యులు బాల్యానికి భరోసా నివ్వాలి !!

అఖిల భారత బాలల హక్కుల పరిరక్షణ వేదిక

జాతీయ అధ్యక్షులు ఆర్ వెంకట్ రెడ్డి విజ్ఞప్తి !!

**సూర్యాపేట, డిసెంబర్ 10,(అఖండ బూమి న్యూస్):** ముందుగా పంచాయతీ ఎన్నికలలో పోటీ పడుతున్నఅభ్యర్థులందరికీ అభినందనలు. దాదాపు 34 సంవత్సరాల క్రితం 1992వ సంవత్సరంలో భారతరాజ్యాంగాన్ని 73వ మరియు 74వ సవరణలు చేసి పంచాయితీ రాజ్ వ్యవస్థ పునర్నిర్మాణంలో భారత ప్రభుత్వం ఒక చారిత్రాత్మక అధ్యాయానికి తెరలేపింది. అణగారిన వర్గాలకు, దోపిడీకి గురిగా పడుతున్న ప్రజానీకానికి, సామాజిక న్యాయానికి ఆమడ దూరంలో ఉన్న వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలను స్వేచ్ఛను అందించాలంటే పటిష్టమైన స్థానిక ప్రభుత్వాల వ్యవస్థ అవసరం. అని గుర్తించి ఈ సవనరణ జరిగినది. 73 మరియు 74 రాజ్యంగా సవరణ ద్వారా స్థానిక ప్రభుత్వాలను అధికారాలు, బాధ్యతలు మరియు ఎస్సి, ఎస్టీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలికారు. పౌరులు అవసరాల తగ్గట్లుగా సామాజిక న్యాయం సాధికారత వైపు పయనించదానికి మార్గం కూడా. మొత్తంగా చూస్తే రాజ్యాంగం ద్వారా పంచాయతీలకు గ్రామాలను అభివృద్ధి చేసుకునే అధికారాలు సంక్రమించాయి. అయితే అభివృద్ధి అనగానే గ్రామ పంచాయితీలు రోడ్లు భవనాలు ఇతర మౌలిక వసతులు కల్పించడమే అభివృద్ధికి గీటురాయిగా చూస్తుంటారు. ఇవి గ్రామాల అభివృద్ధికి ముఖ్యమే అయినా శాశ్వత అభివృద్ధి కి సూచికలు కావు. మానవ వనరుల అభివృద్ధి గ్రామ అభివృద్ధి లో భాగమే అని గుర్తించాలి. పౌరులందరు ఆరోగ్యంగా ఉండడం, ఆకలి లేని కుటుంబం, పౌష్టికాహార లోపం లేని పిల్లలు, బాల్య వివాహాలు జరగకుండా చూడడం,బాలకార్మికులు లేకుండా చూడడం బాలందరికీ నాణ్యమైన విద్యను అందించడం మొదలగు అంశాలన్నీ దీర్ఘకాలిక అభివృద్ధి కి సూచికలు. ముందు తరాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇవి తోడ్పడుతాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం మన గ్రామాలకు జరుగుతున్న ఎన్నికలను అర్థం చేసుకోవాలి. గ్రామంలోని బాలలందరికి వారి హక్కులను అందించి నప్పుడే ప్రజాస్వామికరణ వైపు అడుగులు పడతాయని గుర్తించాలి. రాజ్యాంగంలో 18 సంవత్సరాలలోపు వయసు బాలలకు కల్పించిన హక్కులను కాపాడడం గ్రామ పంచాయితీల కర్తవ్యంగా గుర్తించగలరు. మీ ఎన్నికల ప్రచారంలో బాలల హక్కులను కాపాడుతామని హామీ ఇవ్వగలరు. సర్పంచుగా వార్డు మెంబరుగా గెలిచిన గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్ తమ వ గ్రామంలోని బాలలకు సంబంధించిన సంస్థల (పాఠశాలలు, అంగన్వాడి, ఆరోగ్య ఉప కేంద్రాలు) సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. ఈ సమావేశాలలో వచ్చిన సమస్యలు జాబితా చేసుకొని వాటి పరిష్కారం కోసం ప్రయత్నించాలి. బాలకార్మికులను, బడి మానివేసిన పిల్లలను, బడికి ఐదు రోజుల కంటే ఎక్కువ రోజులు బడికి వెళ్లని పిల్లల జాబితాలు తయారు చేసి పిల్లలందరూ బడికి వెళ్ళేటట్లు ప్రణాళికలు వేయాలి. బాలకార్మిక రహిత పంచాయితిగా తీర్చిదిద్దాలి. పాఠశాల స్థాయిలో చేసిన పిల్లల స్థాయి నిర్ధారణ (బేస్ లైన్ సర్వే) పై సమీక్ష చేసి కనీస సామర్థ్యాలు లేని పిల్లలందరికీ పాఠశాల ఉపాధ్యాయులతో ఒక ప్రణాళికను సిద్ధం చేయాలి. గ్రామంలోని పిల్లలందరూ తరగతి వారి సామర్థ్యాలను అందుకునేలా చూడాలి. అర్హులైన పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు, అనుబంధ పోషకాహారం అందేందుకు చర్యలు తీసుకోవాలి. పోషకాహార రహిత బాలల గ్రామంగా తీర్చిదిద్దాలి. బాలలందరికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. ఆరోగ్య సేవలు అవసరమున్న బాలలకు ఆరోగ్య సేవలను అందించాలి. ఆరోగ్యకరమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి. బాలికలు బాల్యవివాహాలకులోను కాకుండా ప్రతి బాలిక ఉన్నత చదువులు కొనసాగించేలా ప్రణాళికలు వేయాలి. అంగన్వాడీ కేంద్రాల సహకారంతో కిశోర బాలికల సంఘాలను పటిష్టం చేయాలి. బాల్యవివాహల రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి. షెడ్యూల్ జాతులకు, షెడ్యూల్ తెగలకు, మైనారిటీ వర్గాలకు, వికలాంగులకు,పేద వర్గాలకు ట్రాన్సజెండార్ పిల్లలకు చెందిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. సామాజిక న్యాయం అందించడంలో గ్రామ పంచాయతీ ముందు నిలవాలి. పిల్లల రక్షణ కోసం పొందుపరిచిన రాజ్యాంగ హక్కుల గురించి పునశ్చరణం చేసుకోవాలి. బాలలకు పోషకాహార భద్రత, గౌరవం, ఆనందంతో నిండిన బాల్యం అందించడం రాజీలేని అంశం. కావున గ్రామ పంచాయతీ జవాబుదారీతనంతో నమ్మకమైన, స్థలంగా మారాలి. బాల్యానికి భరోసా నివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# సిపిఎం పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కడియం శ్రీహరి బేసరత్తుగా క్షమాపణ చెప్పాలి

సిపిఎం మండల కార్యదర్శి ఇంటిపై దాడికి యత్నించిన బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేయాలి...

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్....

**జనగామ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** సిపిఎం పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బేషరతుగా సిపిఎం పార్టీకి క్షమాపణ చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు చిల్పూర్ మండలంలోని కిష్టాజిగుడంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి సిపిఎం పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. కడియం శ్రీహరి ముందుగా టిడిపి, బిఆర్ఎస్ పార్టీలలో చేరి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. కడియం శ్రీహరి సిపిఎం పార్టీ ఓట్లతో గెలిచి సిపిఎంను విమర్శించడం సరైన పద్ధతి కాదని అన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడిగా ఉండి తన స్థాయిని మర్చిపోయి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే విప్లవ పార్టీని, నాయకులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. అధికారం శాశ్వతం కాదని గౌరవాన్ని కాపాడుకునే విధంగా భాష ఉండాలని సూచించారు. అదే విధంగా గౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తన రాజకీయ జీవితం ఎదుగుదలలో సిపిఎం పార్టీ సహకారం ఉందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సిపిఎం సహకారాన్ని మరిచిపోయి, సిపిఎం పార్టీ నాయకులను గ్రామపంచాయతీ ఎన్నికలలో కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. లింగాల గణపురం మండల సిపిఎం కార్యదర్శి కుటుంబంపై దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి నివాసంపై టిఆర్ఎస్ గూండాలు దాడి చేసి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నావని బిఆర్ఎస్ ప్రశ్నించడం గురువింజ సామెతగా అభివర్ణించారు. సిపిఎం మండల కార్యదర్శిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, ఆయన భార్య ఉపేంద్ర పై దాడికి ప్రయత్నించిన కళ్యాణ్, సంజీవ, చితకూరు మల్లేష్, అశ్విని, బండ అశోక్, బర్ల ఐలయ్యతో పాటు మరికొందరిపై విచారణ జరిపి చట్టబద్ధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో ఉపేంద్ర మనస్థాపానికి గురై క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని చెప్పారు. బుధవారం నాడు ఆయన జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఉపేంద్రను సిపిఎం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఎస్సై నిందితులపై ఎలాంటి కేసు నమోదు చేయకుండా, బిఆర్ఎస్ పార్టీకి సహకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నిందితులను రక్షించడానికి ప్రయత్నం చేస్తున్న ఎస్ఐ ని వెంటనే ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న




గ్రామపంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలనుకోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ సిపిఎం నాయకులు, కార్యకర్తలపై దాడి చేస్తే సిపిఎం పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే చర్యలు తీసుకొని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ నాయకులపై దాడి చేసి, పాచి వేయాలని చూసిన ఎంతోమంది చరిత్ర కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. సిపిఎం పార్టీ (ఎర్రజెండా) దోపిడి ఉన్నంతకాలం మునుముందుకు సాగుతుంది తప్ప వెనకడుగు వేయదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య, కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, జిల్లా నాయకులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, పొత్కనూరి ఉపేందర్, లింగాల గణపురం మండల కార్యదర్శి రోడ్డు కరుణాకర్, సిరిపురం గ్రామ శాఖ కార్యదర్శి కృష్ణమూర్తి, నాయకులు బండ్రు చిన్న ఏట్టయ్య, దుర్గి బాబు, సురేష్, తదితరులు పాల్గొన్నారు....

# 25వేల పోలీస్ కానిస్టేబుల్ భక్తికి నోటిఫికేషన్ విడుదల



**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కోసం ఎస్ఎస్సి నోటిఫికేషన్ జారీ చేసింది. బిఎస్ఎఫ్, ఐటిబిపి, ఎస్ఎస్బి, సిఆర్పిఎఫ్, ఎస్ఎస్ఎఫ్, ఏఆర్, సిఐఎస్ఎఫ్ విభాగాలలో అన్నింటికీ కలిపి 25,487 ఖాళీల భక్తి చేయడం జరుగుతుందని ఆ నోటిఫికేషన్ లో తెలిపింది. పదవ తరగతి పాసై 18 నుండి 23 సంవత్సరాల మధ్య వయసుగల యువత అర్హులు అని చెప్పింది. దరఖాస్తుల చివరి తేదీ డిసెంబర్ 31 వరకు ఉంటున్నట్లు తెలిపింది. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించింది....

# సిపిఐ పార్టీ నాయకత్వం క్రమశిక్షణ నిజాయితీ ఏకగ్రీవానికి నిదర్శనం

- ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని సిపిఐ పార్టీ ఎప్పుడు కాపాడుకుంటుంది
- ప్రజల సంక్షేమమే సిపిఐ పార్టీ లక్ష్యం
- ఎస్ షాబీర్ పాష జిల్లా సిపిఐ కార్యదర్శి





**కొత్తగూడెం, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** పోరాటాల ఉద్యమాలతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా హక్కుల సాధన కోసం అజరామరమైన పూలు చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని పొందడమే టూ ఇంక్లైన్ గ్రామపంచాయతీ ఎన్నికలకు కారణం అంటూ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అభివర్ణించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తోటి పోరాటం చేసి ఎన్నో సంక్షేమ నిధులు తీసుకొచ్చి జిల్లా మారుమూల ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయడంలో కృతనిచ్చేయులుగా ఉన్నారని గడచిన ఈ రెండు సంవత్సరాలలో నియోజవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతున్నారని అదే క్రమంలో అన్ని గ్రామ పంచాయతీలను కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారన్నారు. ఏకగ్రీవంగా విజయం సాధించిన 2 ఇంక్లైన్ సర్పంచ్ గుగులోత్ అరుణ మరియు 8 మంది వార్డు సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా జిల్లా నాయకులను కలవడం జరిగింది. 2ఇంక్లైన్ పంచాయతీ సిపిఐ పార్టీ అన్ని వార్డులు ఏకగ్రీవంగా గెలవడం హర్షించదగ్గ విషయమని,రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ కి 2 ఇంక్లైన్ పంచాయతీ ఒక ఆదర్శమని,అదేవిధంగా ఈనెల 11తారీఖున జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజవర్గంలో సిపిఐ పార్టీ మరిన్ని ఎక్కువ గ్రామపంచాయతీ సీట్లు కైవసం చేసుకోబోతున్నాం అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2 ఇంక్లైన్ సిపిఐ పార్టీ నాయకులకు ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్,కొత్తగూడెం టౌన్ కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ అంకుష్ కొత్తగూడెం టౌన్ కార్యవర్గ సభ్యులు సింగిరాల రమేష్ మాజీ సర్పంచ్ గుగులోత్ నగేష్ మరియు 2ఇంక్లైన్ సిపిఐ నాయకులకు మరియు కార్యకర్తలకు అందరికి మరియు పంచాయతీ ప్రజలకు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు.

# సికింద్రాబాద్ లో దారుణ సంఘటన...

13 ఏళ్ల బాలికపై నలుగురి అఘాయిత్యం....



**సికింద్రాబాద్ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** సికింద్రాబాద్లో మరో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 13 ఏళ్ల మైనర్ బాలికపై నలుగురు వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 4వ తేదీ నుండి అదృష్టమైన తన కూతురి కోసం బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ మొదలైంది. మొబైల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్ పరిధిలోని ఓ లాడ్జిలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తదుపరి దర్యాప్తులో డిసెంబర్ 8న సికింద్రాబాద్ బస్టాండ్ వద్ద సంచరిస్తున్న బాలికను నిందితులు మాయమాటలు చెప్పి, లాడ్జికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డట్లు తెలుస్తోంది. వార్త అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో ఇద్దరికీ 19 ఏళ్ళు, మరో ఇద్దరికి 17 పేర్లు (మైనర్లు). పోలీసులు ఈ కేసులో చట్టంతోపాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇద్దరు పెద్దవారిని రిమాండ్కు, మరో ఇద్దరు మైనర్లను జువైనల్ హోమ్ కు తరలించారు.....

# బిఆర్ఎస్ కార్యకర్త హత్యపై కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో టిఆర్ఎస్ కార్యకర్తను కాంగ్రెస్ నాయకులు హత్య చేసిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లతో మాట్లాడి పరిస్థితులను ఆరా తీశారు. అధికార మదంతో కాంగ్రెస్ గుండాలు సాగిస్తున్న అరాచకాలను బిఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. మరణించిన కార్యకర్త కుటుంబానికి, గాయపడిన వారికి పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇస్తుందని అన్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.....

# బీఆర్ఎస్ కార్యకర్త హత్య దుర్మార్గం

ఇచ్చిన హామీలు అమలు చెయ్యకపోక రాజకీయ కక్షలు ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ నేతలు

రాజకీయ హత్యలు పో గురైతే

ఉప్పల మల్లయ్య కుటుంబానికి అండగా ఉంటాం

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్లు మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన ఉప్పల మల్లయ్యను హత్య చేయడం దుర్మార్గమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో మల్లయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు అదుపులో లేకుండా రాజకీయ కక్షలు పెచ్చుమీరుతున్నాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక గ్రామాల్లో రాజకీయ కక్షలను కాంగ్రెస్ నేతలు ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీది దుర్మార్గ రాజకీయమని, వర్గ విభేదాలు సృష్టించుకోవడమే కాకుండా ఇతర పార్టీ నాయకులను హత్య చేయడం వారికి మొదటి నుండి అలవాటన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో రాజకీయ కక్షలు, వివాదాలు లేకుండా శాంతిభద్రతలు ఫరి ఢవిల్లాయన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులను భయపెట్టడం సరికాదన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉత్తమ్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని, అదే తరహాలో సూర్యాపేట జిల్లాలో సైతం కొనసాగుతున్నాయన్నారు. డిజిపి స్వయంగా పర్యవేక్షణ చేసి శాంతి భద్రతలు అదుపులో చేయాలన్నారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే పోలీసులదే బాధ్యత అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకోకపోతే నల్లగొండ, సూర్యాపేట జిల్లాలు రావణ కాష్టంగా మారే ప్రమాదం ఉందన్నారు. బిఆర్ఎస్ నేతలకు రక్షణ కల్పించాలని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. జిల్లాలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, సామాజిక కార్యకర్తలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని, దుర్మార్గ కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మల్లయ్య కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ ఈరోజు రావడం లేదని, త్వరలోనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్తారని చెప్పారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రజాక్, ఆకుల లవకుశ, బాషా తదితరులు ఉన్నారు.

అఖండ భూమి

గురువారం 11- 12 - 2025

# అమానవీయ చర్యలు జరుపుతున్న పోలీసులు, జవాన్లు



**హైదరాబాద్ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** దేశంలో కమ్యూనిస్టు, విప్లవకారులను నిర్మూలించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కాగర్ పేరుతో చేపట్టిన విధ్వంసకాండ రోజురోజుకు వికృత రూపం దాలుస్తుందని సామాజిక మాధ్యమాలలో విడుదల చేసిన వీడియోలే నిదర్శనం. చతిస్గఢ్ అడవులలో జవాన్లు, పోలీసులు ఆ మానవీయ చర్యలు చేపట్టిన ఒక వీడియో సామాజిక మాధ్యమాలలో చెక్కర్లు కొడుతూ, పోలీసులు, జవాన్ల వైఖరికి మచ్చుతునకగా పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అణచివేతలకు వ్యతిరేకంగానే కమ్యూనిస్టు, విప్లవకారులు ఆయుధాలు పట్టారు అని అంటున్నారు. భారత రాజ్యాంగం ఇదే చెప్పిందా అని ప్రశ్నిస్తున్నారు. ఒక మహిళను అసభ్యంగా హింసించే హక్కు వీళ్లకు ఎవరు ఇచ్చారని నిలదీస్తున్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉందని అంటున్నారు....

# హైదరాబాదులో యువకుడి దారుణ హత్య

వెంబడించి కత్తులతో నరికి చంపిన దుండగులు....

**హైదరాబాద్ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదు నగరంలో మరోసారి దారుణ హత్య సంఘటన సంచలనం సృష్టించింది. హైదరాబాదులోని కామటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవి బాగ్ వద్ద అరవింద్ ఘోస్లే (30) అనే యువకుడిని దుండగులు వెంబడించి, నడి రోడ్డుపై కత్తులతో విచక్షణ రహితంగా నరికి హతమార్చారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. యువకుడి కదలికలను గమనించిన దుండగులు ముందుగానే రెక్కీ నిర్వహించి, అవకాశం చూస్తూ ఈ దాడి దిగినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న కామటిపుర పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలతో పాటు స్థానికుల నుండి సమాచారం సేకరించి, దర్యాప్తు ప్రారంభించారు. అరవింద్ గోస్లే కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి, నిద్యుత్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు....

# పోలింగ్ కోసం అన్ని చర్యలు తీసుకున్నాం....

సిఐ యాలాద్రి వెల్లడి....





**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ మొదటి విడత ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలేరు సిఐ యాలాద్రి చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తు కోసం కేటాయించిన పోలీసు సిబ్బంది, విధివిధానాలపై ఆయన అవగాహన కల్పించారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని గుర్తు చేశారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీసు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు గ్రామాలలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, పోలీసు కేంద్రాలు, ఇతర ప్రాంతాలలో గుంపులుగా లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఓటర్లు వచ్చి వెళ్లే మార్గాలలో వాహనాల పార్కింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించి, అదనపు బలగాలను రప్పించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై వినయ్, ఏఎస్ఐ అంజయ్య, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు....

# ఎన్నికలవేళ బిబిపేట మండలంలో మర్డర్ కలకలం...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** అసలే ఎన్నికల వేళ సిబ్బంది పకడ్బందీగా ఉన్న సమయంలో కూడా వ్యక్తి హత్య బిబిపేట్ మండలంలో కలకలం రేపింది. కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం రాంరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం మంగళవారం రాత్రి 9వ తేదీన కోకోళ్ల సత్తయ్య గొల్లకురుమ కులానికి చెందిన వ్యక్తి మర్డర్ జరిగింది. దీనిపై బీబీపేట పోలీసులు పూజిస్తాయిలో విచారణ చేపడుతున్నారు.

# అభివృద్ధిలో నెంబర్ వన్ పంచాయతిగా నిలుపుతా...

- ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా
- రామాంజనేయ కాలనీ పంచాయతీలో విస్తృత ప్రచారం...





**కొత్తగూడెం, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** రామాంజనేయ కాలనీ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుర్ర అజయ్ కుమార్ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కుర్ర అజయ్ కుమార్ గెలుపు కోసం మాజీ ఉపసర్పంచ్ పల్లెపు దుర్గేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ... పట్టభద్రుడైన అజయ్ కుమార్ ను గెలిపించాలని పంచాయతీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా ప్రతి వార్డులో సిసి రోడ్లు వేయించి తాగునీటి కొరత లేకుండా చూస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రామాంజనేయ కాలనీ సర్వతో ముఖాభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వీధిలైట్ల సమస్యలు తలెత్తకుండా చూస్తారని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారమే పరమావధిక కుర్ర అజయ్ కుమార్ పనిచేస్తారని ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఏడు వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరినీ గెలిపించాలని పల్లెపు దుర్గేశ్ కోరారు.

# నిరాశ్రయునికి ఆర్థిక, బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేటకు చెందిన సంగి ఎల్లయ్య నివాసం ప్రమాదవశాత్తు దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఇటీవల ఎల్లయ్య నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎల్లయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక, బియ్యాన్ని ఎల్లయ్య కుటుంబ సభ్యులకు బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, బహదూర్ పేట అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, బహదూర్ పేట మాజీ సర్పంచ్ కుళ్ళ నరసింహులు, నాయకులు అంగిడి ఆంజనేయులు, వట్టిపల్లి సిద్ది మల్లయ్య, కూళ్ల బిక్షపతి, వట్టిపల్లి సిద్దిరాజు, పల్లె శ్రీనివాస్, వట్టిపల్లి లక్ష్మణ్, సంగి మైసయ్య, కమ్మపల్లి శివకుమార్, కాసుల భాస్కర్, పర్ష నరేష్, శ్రీను, తిరుపతి, సాయినాథ్, ఎల్లయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# మియాపూర్ లో అక్రమ నిర్మాణాలను తొలగించిన హైడ్రా

600 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమికి కంచె నిర్మాణం....








**హైదరాబాద్ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా షేర్ లింగంపల్లి మండలంలోని మియాపూర్ గ్రామంలో గల ముక్తా మహబూబ్ పేటలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు సోమవారం రాత్రి కాపాడారు. ఐదు ఎకరాల మేరకు ఉన్న ముక్త మహబూబ్ కుంటను కబ్జార్ చేయాలని కుట్ర దారుల ప్రయత్నాలను కూడా హైడ్రా అడ్డుకుంది. ఇక్కడ కబ్జాల చెరువు నుండి కాపాడిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ సుమారు 600 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మియాపూర్, బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై 200 మీటర్ల మీరా వేసిన 18 షట్టర్లను హైడ్రా తొలగించింది. దుకాణాల వెనుక ఉన్న ప్రైవేటు బస్సుల పార్కింగ్ ఉంచిన స్థలానికి కూడా హైడ్రా కాళీ చేయించింది. మియాపూర్ లోని సర్వేనెంబర్ 39 లో ముక్త మహబూబ్ పేట చెరువు కట్ట కబ్జాతోపాటు గతంలో మైనింగ్ ఇచ్చిన సర్వే నెంబర్ 44/5 లో ఉన్న ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నట్లు స్థానికుల నుండి హైడ్రా కు ప్రజావాణి ఫిర్యాదు అందింది. ఒక్కో షట్టర్ (దుకాణం) నుండి నెలకు 50 వేల చొప్పున 9 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో హైడ్రా అధికారులకు తెలిపారు. ప్రైవేట్ బస్సుల పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, ప్రతి నెల 8 లక్షల వరకు వసూలు చేస్తున్నారని ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ ఏవి రంగనాథ్ స్పందించి, క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించారు. సర్వేనెంబర్ 44/5 నంబర్ను సృష్టించి, ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు హైడ్రా విచారణలో తేలింది. కారు వాషింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకొని మొత్తం ఈ భూమిని కబ్జా చేసినట్లు హైడ్రా అధికారుల విచారణలో వెల్లడైంది. మైనింగ్ కు ఇచ్చిన భూమి గడుపు పెంచాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నిరాకరించినట్లు తేలింది. శేర్లింగంపల్లి తహసిల్దార్ గతంలో 2013లో నోటీసు ఇచ్చి, ఈ సెటర్లను తొలగించినట్లు కూడా హైడ్రా అధికారుల విచారణలో స్పష్టం అయ్యింది. కబ్జాలకు పాల్పడిన కూన సత్యం గౌడ్, బండారి అశోక్ ముదిరాజుల వెనుక బడా బాబులు ఉన్నట్లు సమాచారం. సత్యం గౌడ్, బండారి అశోక్ ముదిరాజుల వెనక ఉన్న బడాబాబులు వీరితో కబ్జాల పర్వాని నడుపుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ భూమి తన చెబుతున్న వారి వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడమే కాకుండా, తాము ఇతరులతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని చెబుతున్నారు. ఇతరులు ఎవరు అనేది తేలాల్సిన విషయం. ఈలోగా ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా కంచ వేసింది. ఈ భూమికి ఆనుకొని ఉన్న ఐదు ఎకరాల చెరువు కబ్జా ప్రయత్నాలను కూడా హైడ్రా తిప్పి కొట్టింది.....

# మల్లయ్య మరణం కమ్యూనిస్టు, విప్లవకారులకు తీరని లోటు....



సమ సమాజాన్ని నిర్మాణం కోసం సంయుక్తంగా ముందుకు సాగుదాం....

సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకుల పిలుపు....



**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** దేశంలో దోపిడి రహిత సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన కడకంచి (ధర్మాల్) మల్లయ్య (92) మరణం కమ్యూనిస్టు, విప్లవకారులకు తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. మల్లయ్య మరణ వార్త విన్న ఆయన హుటాహుటిన పార్టీ నాయకులతో కలిసి మల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై పార్టీ జెండాను కప్పి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి సానిభూతిపరుడుగా ఉంటూ, పార్టీకి తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తూ, విప్లవ పార్టీకి మీర విధేయుడిగా ఉండేవారని గుర్తు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువుకొరలో చిక్కుకున్న సమయంలో రైతుకూరి సంఘం పేరుతో కరువుకూరల్లో నల్లగొండ జిల్లా అనే ఒక బుక్లెట్ను జిల్లా కమిటీ పేరుతో ప్రింట్ చేస్తే, ఆ బుక్కును ఆలేరు స్టేట్ బ్యాంక్ ముందు ఏర్పాటు చేసిన సభలో గత 15 సంవత్సరాల క్రితం మల్లయ్య ఆవిష్కరించారని చెప్పారు. మల్లయ్య పార్టీ నాయకత్వాన్ని ఆపద సమయంలో కాపాడుకుని, రహస్య నాయకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి, దేశంలో సమసమాజ నిర్మాణం కోసం కలలు గనే వారని గుర్తు చేశారు. అజ్ఞాత పార్టీ నాయకుల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించి, తన శక్తి మేరకు కృషి చేసేవారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు తమ్మడి రమేష్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, విశ్రాంత ఉపాధ్యాయులు కడకంచి కిష్టయ్య, నాయకులు తమ్మడి అంజయ్య, మల్లయ్య కుమారులు కడకంచి స్వామి, రమేష్, నాయకులు సత్తయ్య, పద్మ శశిరేఖ, తమ్మడి ఉమా, మాధవి, కర్రె స్వామి, కుర్రి మార్కండేయ, దారా యాదగిరి, కాంగ్రెస్ నాయకులు కలకంచి సిద్ధులు, కుళ్ల స్వామి, దడిగే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

# ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా సజావుగా జరగాలి...

చెక్ లిస్ట్ చూసుకోవాలి..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా లోని రాజంపేట్, దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు.

మొదటి విడత డిసెంబర్ 11 (రేపు జరిగే ) ఎన్నికల సందర్భంగా

మొత్తం గ్రామ పంచాయతీలు: 167
ఎన్నికలు జరుగుతున్న %ఈాం: 157
పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన %ఈాం: 10
మొత్తం పోలింగ్ స్టేషన్లు: 1533
ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లు: 1457
పూర్తి సంస్థ ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు: 76
పురుష ఓటర్లు: 1,18,342
మహిళా ఓటర్లు: 1,30,322
ఇతరులు: 4
మొత్తం ఓటర్లు: 2,48,668
సిబ్బంది నియామకం (%ళ్ఘువ-×%): పోలింగ్ అధికారులు (%ూా): 1848

ఇతర పోలింగ్ అధికారులు (%ూూా): 2501 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారి అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలి పారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలలో , తదితర ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆన్నారు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అడ్డంకిలేకుండా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పలువురిని సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ....



**అడ్డ గూడూరు డిసెంబర్ 10.(అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు వ్యతిరేకంగా నామినేషన్ దాఖలు చేసి, వ్యతిరేకంగా పనిచేస్తున్న పలువురిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థికి వ్యతిరేకంగా నామినేషన్ వేసి, ప్రచారం నిర్వహిస్తున్న కడారి ఉమా రమేష్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కడారి ఉమా రమేష్ తో పాటు గూడెపు పాండు, నాగరాజు, మారిశెట్టి మల్లేశులను పార్టీ ప్రాథమిక సభ్యత్వం లోని తొలగిస్తున్నట్లు ప్రకటించారు. ఇకనుండి వారు పార్టీ జెండాలను, గుర్తులను వినియోగించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సద్దకుడు మండలంలో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పూలపల్లి సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దండపల్లి భాను మంజుల సైదులు, మోత్కూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, నాయకులు వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సురేష్, రాంరెడ్డి, బాలెంల అయోధ్య, మధు, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, పూలపెల్లి రాజశేఖర్ రెడ్డి, బాలరాజు, జీవన్, ఉడుము మల్లేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.....

# గీతా విద్యాలయంలో ఆకట్టుకున్న మాకు సర్పంచ్ ఎలక్షన్..!



**చండూరు మండలం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గీతా విద్యాలయంలో మంగళవారం మాకు సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించారు. పిల్లలు సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేయడం....ఓటర్లుగా ఐడి ప్రూఫ్లతో వచ్చి ఓటు వేయడం అచ్చు సర్పంచ్ ఎలక్షన్ కు ఏమాత్రం తీసుపోలేదు. ఒక్కసారి గా చూస్తే నిజంగా ఎలక్షనేమో అనిపించింది. ఎన్నికల అధికారులు... నామినేషన్ల ప్రక్రియ విత్రాలు, స్క్రూట్నీ అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం... ప్రచారాలు... సర్పంచి వార్డు సభ్యులకు వేరువేరుగా బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బూతులు, అందులో అధికారులు స్వస్తిక్ గుర్తుతో అభ్యర్థి గుర్తుకు ఓటు వేయడం ఇలా అన్ని ఎలక్షన్ ను తలపించాయి. పాఠశాల స్థాయిలో ఇలాంటి మాకు సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించడం చాలా అరుదు.... ఇలాంటి వాటి వలన పిల్లలకు ఎలక్షన్ పైన పూర్తి అవగాహన ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వారు తల్లిదండ్రులకు కూడా ఎలక్షన్ అంటే ఏంటో వివరిస్తారు. అంటే ఏంటి ఓటు విలువ ఏంటి అనే అంశాలను కూడా పిల్లలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ నిర్మాణంలో ఇది కూడా ఒక భాగమే ఇలాంటి మాకు సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించిన గీతా విద్యాలయం కరస్పాండెంట్ నరసింహ చారి కి ప్రత్యేక అభినందనలు తెలిపిన రాపోలు ప్రభాకర్ సీనియర్ పాత్రికేయులు..

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన...!



**చండూరు మండలం డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండల కేంద్రంలో మంగళవారం రోజున గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటును సరైన పద్ధతిలో ఉపయోగించు కోవాలని, ప్రజలకు మంచిగా సేవ చేసే ప్రజాప్రతినిధులను మాత్రమే ఎన్నుకోవా లని ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సరైన ఓటు వినియోగం అవసరం అని ఎలక్షన్స్ వాచ్ కమిటీ నేషనల్ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు తన యొక్క సందేశంలో ఓటు విలువను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి బి. యాదగిరి, మండల తహసిల్దార్ రవికాంత్, మండల విద్యాధికారి ఊటుకూరు సుధాకర్ రెడ్డి, జలసాధన సమితి చైర్మన్ దుశ్చర్ల సత్యనారాయణ మరియు పాఠశాల హెడ్ మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల ద్వారా ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది...

అఖండ భూమి

గురువారం 11- 12 - 2025

## ఎన్నికల బందోబస్తు విధులలో సిబ్బంది అప్రమత్తంగా, క్రమశిక్షణతో వ్యవహరించాలి





**సూర్యాపేట, డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** డిసెంబర్ 11 న జిల్లాలో జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సూర్యాపేట మండల పరిధి ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్న సిబ్బందికి పట్టణంలోని సూర్యాపేట పంక్షన్ హాల్ నందు విధులు నిర్వహణపై సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లో రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.

## చెమటలు పట్టిస్తున్న నార్కోటిక్ పోలీసులు

-మూడు లక్షల విలువగల అల్ప్రజోలంన పట్టివేత..

-45 రోజుల వ్యవధిలో రెండుసార్లు రైడ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రజలకు ప్రాణహాని చేస్తున్న నిషేధిత అల్ప్రా జోలం పై నార్కోటిక్ పోలీసులు రైడ్ లు చేస్తూ చెమటలు పట్టిస్తున్నారు. కేవలం 45 రోజుల వ్యవధిలోనే ఆర్మూర్ పట్టణంలో రెండుసార్లు రైట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. 45 రోజుల క్రితం గుల్ ఫారం కళ్ళు కాంట్రాక్టర్ ను నార్కోటిక్ పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. తాజాగా బుధవారం మహాలక్ష్మి కాలనీ లోని రావుట్ల ప్రణీత్ గౌడ్ ఇంట్లో నార్కోటిక్ పోలీసులు రైడ్ చేసి 500 గ్రాములు సుమారు మూడు లక్షల విలువ చేసే నిషేధిత ఆల్ప్రాజోలం ను పట్టుకొని. ప్రణీత్ గౌడ్ గ్రూపు సభ్యుడు అశోక్ గౌడ్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, వీరు కల్లులో నిషేధిత అల్ప్రజోలం ను కలిపి వ్యాపారం చేస్తున్నారని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రత్యేక ఆంక్షలు విధించిన పోలీస్ కమిషనర్...



**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 25 పోలీస్ స్టేషన్ల పరిధిలోగల పోలింగ్ స్టేషన్లో పోలీస్ కమిషనర్ కాంక్షలు విధించారని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు చెప్పారు. నేడు జరగనున్న యాదగిరిగుట్ట, ఆలేరు, బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల పరిధిలోని సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆంక్షలు విధించారని తెలిపారు. 14న జరగనున్న భువనగిరి, బీబీనగర్, భూదాన్ పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ మండలాల పరిధిలోని పోలీసు స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారని తెలిపారు. 17న జరగనున్న గుండాల, మోటకొండూర్, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపూర్, మోత్కూర్, అడ్డగూడూర్, కందుకూర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడుగుల, గ్రీన్ ఫార్మా మార్బుల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల దృష్ట్యా ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో 143 బిఎంఎస్ (144 సెక్షన్) విధిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 20 మీటర్ల దూరంలో నలుగురికి మించి ప్రజలు గుమి కూడా రాదని అన్నారు. పోలింగ్కు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. చట్టానికి వ్యతిరేకంగా ఎంతటి వారు వ్యవహరించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు....

## రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకోవాలి....

గ్రామాల అభివృద్ధి దేశానికి పట్టుకొమ్మలు....

ప్రజలకు అఖండ భూమి న్యూస్ సూచన....



**ఆలేరు డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించుకొని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కృషి చేయాలని అఖండ భూమి న్యూస్ ప్రజలను కోరుతుంది. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సామర్థ్యం కలిగిన వారిని ఎన్నుకోవడం ద్వారా భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి కోసం ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ధన బలం, మద్యం, కుల బలాలతో పోటీ చేసే అభ్యర్థుల ఎత్తుగడలను తిప్పి కొట్టి, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసే అభ్యర్థులను ఎన్నుకోవడం మన కర్తవ్యం. ఓటు అంటే చిత్తు కాగితం కాదు, అది మన గ్రామం కోసం, మనం ఇచ్చే తీర్పుగా భావించి, గౌరవించి, అర్హతగల అభ్యర్థులను ఎన్నుకోవాలి. మన గ్రామాలలో మార్పు రావాలంటే కంగారుపడి ఏదో ఒకటి చేయకండి. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే అభ్యర్థుల సామర్థ్యాన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన గ్రామ అభివృద్ధి మనందరి కర్తవ్యం, మనందరి లక్ష్యం కావాలి. పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యక్తిగత సామర్థ్యాన్ని ఆలోచించి ఓటు వేయాలి. ఓటు వేయడం ఐదు నిమిషాల పని అయినప్పటికీ అది మన గ్రామాల ఐదు సంవత్సరాల అభివృద్ధి, భవిష్యత్తును నిర్ణయించబడుతుంది. అందుకే ఆలోచించి, ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ఓటు వేయండి. ఎవరు గెలిచినా ఊరి కోసం ముందు ఉండే అభ్యర్థులను ఎన్నుకోండి....

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి....



**రామన్నపేట డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజా పోరాటాలను నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఎం జిల్లా నాయకులు మామిడి వెంకట్రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని6, 7 వార్డులలో సిపిఎం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మునుకుంట్ల రాణి, శ్రీలతల గెలుపు కోసం సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మిర్యాల మల్లేశంతో కలిసి, ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి, రాణి, శ్రీలత గెలుపు కోసం సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ పేద ప్రజల పక్షాన ఉంటూ, వారి హక్కుల కోసం పాలక ప్రభుత్వాలపై అలుపు ఎరగని పోరాటాలు చేసి, ఎన్నో విజయాలు సాధించిందని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఉండడం వలన గ్రామాల అభివృద్ధి కోసం, మౌలిక వసతుల కోసం నిరంతరం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బందెల రాములు, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, సిపిఎం నాయకులు భావల్లపల్లి బాలరాజు, పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్, నాయకులు ఆముదం ఆంజనేయులు, పల్లె సత్యం, భావనపల్లి సత్యం, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం వేడుకలు....





**వలిగొండ డిసెంబర్ 10. (అఖండభూమి న్యూస్):** మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగల్ సర్వీసెస్ ప్యానల్ న్యాయవాది మామిడి వెంకటరెడ్డి హాజరై విద్యార్థులకు న్యాయవ్యవస్థ పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బర్ల డేవిడ్, కళాశాల ప్రిన్సిపల్ రహీం మునిసా బేగం, భత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్రంలోనే ఆదర్శవంత గ్రామంగా అభివృద్ధి చేస్తా

-ఏకగ్రీవ సర్పంచ్ యాల్ల సాయి రెడ్డి..

-మిర్ధాపల్లి ఉపసర్పంచ్ గా బసకొండ దేవేందర్ ఎన్నిక..

-ఏకగ్రీవమైన సర్పంచ్ యాల్ల సాయిరెడ్డికి అభినందనల వెల్లువ..

-సర్పంచ్, ఉప సర్పంచ్ లకు పూలమాలలతో సన్మానాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం ఆలూర్ మండలం మిర్ధాపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ యాళ్ల సాయిరెడ్డి, వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో ఉపసర్పంచ్ గా బసకొండ దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిర్ధాపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉప సర్పంచ్ ఎన్నిక కోసం రిటర్నింగ్ అధికారి పందరి సర్పంచ్, వార్డు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా యాల్ల సాయిరెడ్డితో పాటు 10 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వార్డు సభ్యులు దండు ప్రదీప్, నూత్ పల్లి సాయమ్మ, కోరే రాజేందర్, ఏనుగు సంతోష్, కళ్లెం నగేష్, తూర్పు గంగామణి, బద్దం ప్రమీల, సౌడ బల్ రాజ్, మొద్దోల సాయిరత్నంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్ తో పాటు పదిమంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో ఉపసర్పంచ్ ఎన్నిక జరిగింది. సర్పంచ్, వార్డు సభ్యులందరూ కలిసి ఆరవ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన దేవేందర్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శాలువా, పూలమాలలతో విడిసి సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నరేందర్ రావు, గ్రామ కార్యదర్శి నవీన్, కారోబార్ పాల్గొన్నారు.

**ఉత్తమ గ్రామంగా అభివృద్ధి చేస్తా**

రాష్ట్రంలోనే మిర్ధపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా తనపై నమ్మకంతో గ్రామస్తులందరూ కలిసి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యాల్ల సాయి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామంలోని అన్ని కులాలు, వర్గాలు తనకు మద్దతు ఇచ్చి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందున మౌలిక వసతుల కల్పనతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

## లింగంపల్లి గ్రామంలో ఉప్పుల మల్లయ్య హత్య కేసులో 08 మంది నింధుతుల అరెస్ట్




నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశం నంధు నింధితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి.

**సూర్యాపేట, డిసెంబర్ 10,(అఖండ బూమి న్యూస్):** నిన్నటిరోజు అనగా 09వ తేదీన నూతనకల్ పోలీస్ స్టేషన్ పరిధి లింగంపల్లి గ్రామంలో జరిగిన ఉప్పుల మల్లయ్య హత్యకు సంభందించి 08 మంధిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించామని జిల్లా అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. నిన్నటిరోజు 09వ తేదీన నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో లింగంపల్లి గ్రామంలోని వర్గ విభేదాలు వల్ల ఘర్షణ జరిగి మల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి, సూర్యాపేట ఆసుపత్రికి అటునుండి వనస్థలిపురం లో హాస్పటల్ కు చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్ తెలిపినారు. దీనిపై కేసు నమోదు చేసి దాడికి పాల్పడిన నిందితులు ఏ1 ఉప్పుల సతీష్ ఏ2 కొరివి గంగయ్య ఏ3 వీరబోయిన సతీష్ ఏ4 ఉప్పుల గంగయ్య ఏ5 ఉప్పుల ఎలమంచి, ఏ6 వీరబోయిన లింగయ్య, ఏ7 కారింగుల రవీందర్, మరియు ఏ8 దేశపంగు అవిలయ్య లను గుర్తించి అరెస్టు చేశమని అదనపు ఎస్పి తెలిపినారు. గొడవలు మనసులో పెట్టుకొని ఇరు వర్గాలు గొడవపడి పరస్పరం కర్రలు రాళ్ళతో కొట్టుకోగా ఉప్పుల మల్లయ్య తలకు తీవ్రమైయన రక్తగాయం అయినది. వెంటనే సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వనస్తలిపురం ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిశీలించి చనిపోయినాడు అని తెలిపినారు. ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి 8 మందిని అరెస్టు చేయడం జరిగినది. నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటాం, ఇట్టి కేసు ఛేదించి, సమర్ధవంతంగా పని చేసిన సూర్యాపేట డిఎస్పీ ప్రసన్నకుమార్, తుంగతుర్తి సర్కిల్ సిఐ ఎ. నరసింహ రావు, నూతనకల్ ఎస్ఐ ఆర్. నాగరాజు నూతనకల్ పోలీసు స్టేషన్ సిబ్బందిని అభినంధించారు.

నిందితుల నుండి స్వాదీనము చేసుకున్న వాటి వివరములు :

- రెండు కర్రలు, ఒక మంచం అడ్డ పట్టే కర్ర
- మూడు రాళ్ళు.
- 4 సెల్ ఫోనులు

అరెస్ట్ చేయబడిన నింధితుల వివరములు :

%ూా%-1. ఉప్పుల సతీష్ %ూా%-2. కొరివి గంగయ్య %ూా%-3. వీరబోయిన సతీష్ %ూా%-4. ఉప్పుల గంగయ్య %ూా%-5. ఉప్పుల ఎలమంచి, %ూా%-6. వీరబోయిన లింగయ్య, %ూా%-7. కారింగుల రవీందర్, %ూా%-8. దేశపంగు అవిలయ్య.

## భారత్ పాక్ దేశాల బోర్డర్‌లో ఉన్న ఈ గ్రామం భూలోక స్వర్గం.. రెండు గ్రామాలను కలిపే నది







భారతదేశంలో చూడదగ్గ అందాలతో అలరించే ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఈ ప్రదేశాలు మీకు ఒక కలల ప్రపంచంలా అనిపిస్తాయి. మీరు కూడా ఈ వేసవిలో హిల్ స్టేషన్‌కి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే.. ఈ రోజు మేము ఒక భూతల స్వర్గపు ప్రదేశం గురించి కనుగొన్నాము. ఈ ప్రదేశం చాలా అందంగా ఉంటుంది. ఒక్కసారి ఇక్కడకు వెళ్తే.. తిరిగి రావాలని మీకు అనిపించదు. ఆ హిల్ స్టేషన్ భారతదేశం.. పాకిస్తాన్ మధ్య ఉన్న అందమైన గ్రామం భూతల స్వర్గం అని చెప్పవచ్చు. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది. వేసవి సెలవులు మొదలయ్యాయి. పిల్లలను అందమైన ప్రదేశాలకు తీసుకుని వెళ్ళడానికి తల్లిదండ్రులు ఆసక్తిని చూపిస్తారు. అటువంటి పరిస్థితిలో వేసవి సెలవుల్లో చల్లని ప్రదేశానికి వెళ్లాలని ప్లాన్ చేసుకునేవారు మనాలి, సిమ్లా, ముస్సోరీ లేదా నైనిటాల్ వంటి ప్రదేశాలను సందర్శించాలని ఆలోచిస్తూ ఉంటారు. అయితే ఈ ప్రదేశాలు ఇప్పటికె రద్దీగా మారాయి. కనుక ఈ రోజు అందమైన .. తక్కువ రద్దీ ఉన్న స్థలం గురించి తెలుసుకుందాం. అంతే కాదు ఈ ప్రదేశం ఏదైనా విదేశీ హిల్ స్టేషన్ అనిపిస్తుంది.

1 / 8

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

ఈ హిల్ స్టేషన్ భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న కరణ్ లోయ. ఇది జమ్మూ కాశ్మీర్‌లో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖకు చాలా దగ్గరగా ఉన్న చాలా అందమైన, ప్రశాంతమైన గ్రామం. కనుక ఈ రోజు ఆ అందమైన హిల్ స్టేషన్ గురించి.. ఇక్కడికి ఎలా చేరుకోవచ్చు, ఏమి చూడవచ్చు? ఇది ఎందుకు అంత ప్రత్యేకమైనది అనే విషయాల గురించి తెలుసుకుందాం?

2 / 8

జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు జమ్మూ కాశ్మీర్‌లోని కుపర్వారాలో ఉన్న ఈ గ్రామం ఇటీవల పర్యాటక రంగం కోసం తెరవబడింది. ఇక్కడకు వచ్చిన పర్యాటకులు అందమైన ప్రకృతిని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కరణ్ గ్రామం గురించి మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ గ్రామానికి ఒక వైపు భారతదేశం, మరోవైపు పాకిస్తాన్ ఉన్నాయి. రెండు వైపులా ఒకే నది ప్రవహిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. రెండు వైపులా ఉన్న ప్రజలు ఒకరినొకరు చూసుకునేవారు. కొంచెం కొంచెం సంభాషణ కూడా చేసుకునేవారు



3 / 8

భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు. భద్రతా కారణాల దృష్ట్యా ఇప్పుడు ఈ గ్రామాల మధ్య కొన్ని పరిమితమైన కండిషన్స్ అమలులో ఉన్నాయి. అయితే స్థానిక ప్రజలు ఇప్పటికీ ఆ పాత సోదరభావాన్ని గుర్తుంచుకుంటారు. కరోన్ లోయ అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రదేశం సహజ సౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడకు ఒకసారి వచ్చిన వారు జీవితాంతం ఈ జ్ఞాపకాలను తమ హృదయంలో ఉంచుకుంటారు.

4 / 8

భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉన్న ఈ కొండ ప్రాంతం స్వర్గంలా అందంగా కనిపిస్తుంది. పర్వతాలు, పచ్చదనం, నదులు, చాలా ప్రశాంతత ఉన్న చోట. కరణ్ వ్యాలీకి సంబంధించిన అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇక్కడ జనసమూహం లేదా హారన్ల శబ్దం ఉండదు. పక్షుల కిలకిలరావాలు, ప్రవహించే నది గర్జన శబ్దం, పచ్చని పర్వతాల నీడ మాత్రమే మీకు లభిస్తుంది.

5 / 8

ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు. ఇక్కడి లోయలు చాలా పచ్చగా, విశాలంగా ఉన్నాయి. మీరు సినిమా సెట్ మీద నిలబడి ఉన్నట్లు అనిపిస్తుంది. ఇక్కడ సాంప్రదాయ చెక్క ఇళ్ళు, పొలాల్లో పనిచేసే వ్యక్తులు, ఎత్తైన పర్వతాలను చూస్తారు.

6 / 8

ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది. ఈ లోయ గుండా కిషన్ గంగా నది ప్రవహిస్తుంది. ఇది ఈ ప్రాంత అందాన్ని మరింత పెంచుతుంది. నదిలోని స్వచ్ఛమైన,చల్లని నీరు స్ఫటిక నీలం రంగులో కనిపిస్తుంది. దీని ఒడ్డున కూర్చుని సూర్యాస్తమయాన్ని చూడటం ఒక చిరస్మరణీయ అనుభవంగా మారుతుంది.

7 / 8

కరణ్ వ్యాలీకి సమీప విమానాశ్రయం శ్రీనగర్. ఇది ఇక్కడి నుంచి దాదాపు 110 కి.మీ. దూరంలో ఉంది. మీరు శ్రీనగర్ నుంచి కుప్వారాకు టాక్సీ లేదా స్థానిక రవాణా ద్వారా ప్రయాణించవచ్చు. దీని తరువాత కుప్వారా నుంచి కొండ రోడ్ల ద్వారా వాహనాల ద్వారా చేరుకోవచ్చు. ఆ దారి కొంచెం కష్టమే.. అయితే అక్కడికి చేరుకున్నప్పుడు మీ అలసట అంతా మర్చిపోతారు. ఈ ప్రదేశం %ూాజ% కి సమీపంలో ఉంది.. కనుక ఇక్కడికి వెళ్లే ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి. ముందు స్థానిక గైడ్ అనుమతి, సహాయం తప్పనిసరి.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559